AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 159 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శుక్రవారం 18-07-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,



ప్రియాంక గాంధీ భర్తపై ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ



'ఆకాశ్ ప్రైమ్' ను విజయవంతంగా పరీక్షించిన భారత సైన్యం

## జగన్ పైనా వ్యక్తిగత దూషణలకు దిగడం సిగ్గుచేటు



- ఏడాదికి పైగా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ అసమర్థ పాలనపై ప్రతిపక్షనేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మీడియా ద్వారా సంధించిన ప్రశ్నలకు జవాబు చెప్పే దమ్మూ, ధైర్యం కూటమి నేతలకు ఉందా? అంటూ యర్రగొండపాలెం ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ సవాల్ చేశారు. మిగతా 2లో

అమరావతి నిర్మాణానికి రెండో విడత నిధులతో సీఎం చంద్రబాబు కీలక విజ్ఞప్తి చేశారు.

రెండోవిడత నిధులను గ్రాంటుగా విడుదల చేయాలని అభ్యర్థించారు

సాస్కి కింద అదనంగా రూ.10 వేల కోట్లను కేటాయించాలని కోరారు.

అలాగే రెవెన్యూ లోటు భర్తీకి 16వ ఆర్థిక సంఘానికి ఇచ్చిన వినతిని అంగీకరించాలని కూడా విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రం విభజించి పదేళ్లు దాటినా.. ఇప్పటికీ ఆర్థికలోటును ఎదుర్కొంటున్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## "ప్రస్తుతం కాలంలో సాంకేతికత అనేది గేమ్ ఛేంజర్.

### ఆగస్టు 15 నుంచి వాట్సప్‌లో మరిన్ని పౌర సేవలు

### పేదరిక నిర్మూలన కోసం పీ-4 పాలసీ తీసుకొచ్చాం"

ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు సాయంత్రం జలశక్తి శాఖతో సమావేశం అనంతరం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ఆమెతో చర్చించినట్లు తెలుస్తోంది. అమరావతి నిర్మాణానికి రెండో విడత నిధులతో మిగతా 2లో

సాస్కి కింద అదనంగా రూ.10వేల కోట్లు కేటాయించాలని సీఎం కోరారు. రెవెన్యూ లోటు భర్తీకి 16వ ఆర్థిక సంఘానికి ఇచ్చిన వినతిని అంగీకరించాలని విజ్ఞప్తి చేశారు.



## రాజకీయ కోణంలో నాపై వైసీపీ అభాండాలు వేస్తోంది"



- తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి వేకువజామున దర్శించుకున్నారు.
- "శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో చెబుతున్నా రాయుడు హత్య, వినుత విషయంలో నాకు ఎలాంటి సంబంధం లేదు. మిగతా 2లో

## ఇజ్రాయెల్ ఓ క్యాన్సర్ కణితి లాంటిది

అమెరికా, ఇజ్రాయెల్‌లపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.



అమెరికా, ఇజ్రాయెల్‌లపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇజ్రాయెల్ నేరాల్లో అమెరికా భాగస్వామి అని మండిపడ్డ ఆయన.. మిగతా 2లో

## నాకేదైనా జరిగితే ఆర్మీ చీఫ్‌దే బాధ్యత

జైల్లో తనకేదైనా జరిగితే ఆర్మీ చీఫ్ అసీం మునీర్‌దే బాధ్యత అని పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ స్పష్టం చేశారు



జైల్లో తనకేదైనా జరిగితే ఆర్మీ చీఫ్ అసీం మునీర్‌దే బాధ్యత అని పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ స్పష్టం చేశారు.తన పార్టీ సభ్యులకూ ఇదే విషయాన్ని చెప్పినట్లు వెల్లడించారు. మిగతా 2లో

## ఇండోనేషియా తోవలో భారత్

అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందం గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజా ప్రకటన చేశారు.



వాషింగ్టన్: అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందం గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజా ప్రకటన చేశారు. అమెరికా-ఇండోనేషియా వాణిజ్య ఒప్పందం మార్గంలోనే మిగతా 2లో

## ప్రజలు ఐదేళ్లకు ఒకసారి అధికారం ఇస్తారు

### జగన్ ప్రజల తీర్పును అర్థం చేసుకోవాలి

జగన్ అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం

ప్రజల తీర్పును అర్థం చేసుకోవాలని హితవు

వర్క్ ఫ్రమ్ బెంగళూరులో ఉన్న జగన్ నెలకొకసారి బయటికి వచ్చి పర్యటనల పేరుతో అలజడులు సృష్టిస్తున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ ధ్వజమెత్తారు.



వర్క్ ఫ్రమ్ బెంగళూరులో ఉన్న జగన్ నెలకొకసారి బయటికి వచ్చి పర్యటనల పేరుతో మిగతా 2లో

## వచ్చే నెలలో మోదీ చైనా పర్యటన!



గల్వాన్ లోయ ఘర్షణ తర్వాత తొలిసారిగా చైనాకు..

షాంఘై సహకార సంస్థ సదస్సుకు హాజరు కానున్న ప్రధాని

న్యూఢిల్లీ: ప్రధాని మోదీ వచ్చే నెలలో చైనాలో పర్యటించబోతున్నారు. ఆగస్టు 31, సెప్టెంబర్ 1వ తేదీల్లో చైనాలోని తియాంజిన్ మిగతా 2లో

## యాక్టివ్‌గా ఉన్నవారిపై తప్పుడు కేసులు పెడతున్నారు

### గాలిలో గెలిచిన గాలిగాడు నగరి ఎమ్మెల్యే భాను ప్రకాష్.

వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులతో వేధించడంపై పుత్తూరు కోర్టు వద్ద పోలీసులను మాజీ మంత్రి ఆర్కే రోజా నిలదీశారు

టీడీపీ, జనసేన కూటమి దిగజారుడు రాజకీయాల చేస్తున్నాయని.. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్నవారిపై తప్పుడు కేసులు పెడతున్నారని మండిపడ్డారు.



తిరుపతి: వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులతో వేధించడంపై పుత్తూరు కోర్టు వద్ద పోలీసులను మాజీ మంత్రి ఆర్కే రోజా నిలదీశారు.టీడీపీ, జనసేన కూటమి దిగజారుడు రాజకీయాల చేస్తున్నాయని.. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్నవారిపై తప్పుడు కేసులు పెడతున్నారని మండిపడ్డారు.గాలిలో గెలిచిన గాలిగాడు నగరి ఎమ్మెల్యే భాను ప్రకాష్. మిగతా 2లో

## సొమ్ములు మావి.. సోకులు మీవా..?



- ఇచ్చిన హామీలు మర్చిపోయి కాంగ్రెస్ మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తుందని మహబూబ్ నగర్ జిల్లా ఎంపీ డీకే అరుణ అన్నారు.
- దేవరకద్ర నియోజకవర్గం మదనపురం మండల పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

ఇచ్చిన హామీలు మర్చిపోయి కాంగ్రెస్ మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తుందని మహబూబ్ నగర్ జిల్లా ఎంపీ డీకే అరుణ అన్నారు. దేవరకద్ర నియోజకవర్గం మిగతా 2లో

అపెక్స్ కమిటీగా భావించొద్దు

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దే ప్రయత్నం

బనకచర్ల కడతామనే చర్చ రానపుడు, ఆపమనే చర్చనే రాదన్నారు.

అయినా కేంద్ర ప్రభుత్వ సంస్థలే బనకచర్లకు అభ్యంతరం తెలిపాయని గుర్తించారు.

కృష్ణా నీటి వాడకానికి టెలిమెట్రీ ఏర్పాటు చేయడానికి ఏపీ ఒప్పుకుంది.

శ్రీశైలం ప్రాజెక్టులో ఏర్పడిన డ్యామేజీని సవరించడానికి చర్యలు చేపడతాం.

ఏపీలో కృష్ణా బోర్డు, తెలంగాణ గోదావరి బోర్డు ఏర్పాటుకు రెండు రాష్ట్రాలు సుముఖం అన్నారు.

ఇరు రాష్ట్రాల మధ్య పెండింగ్ లో ఉన్న అంశాలపై ఉన్నతాధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని, వివాదాలను పరిష్కరించుకుంటామని తెలియజేశారు.

పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసమే ఈ సమావేశం జరిగిందని ఆయన తెలిపారు.

రాష్ట్రాల మధ్య పటిష్టమైన చర్చ జరిగేందుకు కేంద్రం వేదిక మాత్రమేనన్నారు.

## బనకచర్లపై చర్చ జరగలేదు

### ఇంజినీర్లతో కమిటీ ఏర్పాటుపై నిర్ణయం

### భేటీలో ముఖ్యంగా 4 అంశాలు చర్చించామని తెలిపారు.

### పెండింగ్‌లో ఉన్న నీటి సమస్యలపై దృష్టి పెట్టిన సమావేశమిది

తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న జల అంశాలపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో జరిగిన ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం ముగిసింది. ఈ భేటీ అనంతరం సీఎం రేవంత్ రెడ్డి) మాట్లాడుతూ... మిగతా 2లో

గతంలో కేసీఆర్ తెలంగాణ హక్కులను ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేశారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.



## రాష్ట్రపతికి బిల్లు పంపి ఆమోదించమని అడిగారా?



- పెండింగులో ఉండగా గవర్నర్‌కు ఆర్డినెన్స్ ఎలా పంపిస్తారు?
- బీసీలకు కీలక శాఖలు ఇవ్వాలి
- న్యాయకోవిదుల అభిప్రాయాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను గవర్నర్‌కు పంపడం దురదృష్టకరమన్నారు.

రాష్ట్రపతికి బిల్లు పంపి ఒక్కసారైనా ఆమోదించమని కలిసి అడిగారా?ఆర్డినెన్స్ పంపే ముందు న్యాయ కోవిదులు, బీసీ నాయకుల సలహాలు తీసుకున్నారా? అని మాజీమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ ప్రశ్నించారు.తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. న్యాయకోవిదు మిగతా 2లో

# బనకచర్లపై చర్చ జరగలేదు

బనకచర్ల కడతామనే చర్చ రానప్పుడు, ఆపమనే చర్చనే రాదన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వ సంస్థలే బనకచర్లకు అభ్యంతరం తెలిపాయని గుర్తించారు. ఈ భేటీలో ముఖ్యంగా 4 అంశాలు చర్చించామని తెలిపారు. కృష్ణా నీటి వాడకానికి టెలిమెట్రీ ఏర్పాటు చేయడానికి ఏపీ ఒప్పుకుంది. శ్రీశైలం ప్రాజెక్టులో ఏర్పడిన డ్యామేజీని సవరించడానికి చర్యలు చేపడతాం.ఏపీలో కృష్ణా బోర్డు, తెలంగాణ గోదావరి బోర్డు ఏర్పాటుకు రెండు రాష్ట్రాలు సుముఖం అన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య పెండింగ్ లో ఉన్న అంశాలపై ఉన్నతాధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని, వివాదాలను పరిష్కరించుకుంటామని తెలియజేశారు. ఇది అపెక్స్ మీటింగ్ కాదని, సాధారణ సమావేశం అన్నారు. కేసీఆర్ తెలంగాణ నీటి హక్కులను ఏపీకి గంప గుత్తగా ఇచ్చారని, వాటి వల్ల ఏర్పడిన వివాదాలనే ఇప్పుడు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రతిపక్షాలు కావాలని రాద్ధాంతం చేస్తున్నాయని, కానీ వాటిని మేము పట్టించుకోమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసారు.గతంలో కేసీఆర్ తెలంగాణ హక్కులను ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేశారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్య పరిష్కారం కోసమే ఈ సమావేశం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కేంద్రం ఎవరి పక్షానా మాట్లాడలేదని, కేవలం సమన్వయకర్త పాత్ర మాత్రమే పోషించిందని ఆయన పేర్కొన్నారు.కేంద్ర జలశక్తి శాఖ మంత్రి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఢిల్లీ లో నేడు జరిగిన సమావేశం అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో బనకచర్ల అంశంపై చర్చ జరగలేదని ఆయన స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల విషయంలో నెలకొన్న సమస్యలపై చర్చించేందుకు అధికారులు, ఇంజినీర్లతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రేవంత్ రెడ్డి వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ నుంచి గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తామనే ప్రతిపాదన ఈ సమావేశంలో రాలేదని ఆయన తేల్చి చెప్పారు. అలాంటి ప్రతిపాదనే రానప్పుడు దానిని ఆపాలనే చర్చ కూడా ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. ఇది అపెక్స్ కమిటీ సమావేశం కాదని కూడా ఆయన స్పష్టం చేశారు.కేంద్రం మధ్యవర్తిత్వమే చేసిందిఈ సమావేశంలో కేంద్రం ఎవరి పక్షానా మాట్లాడలేదని స్పష్టం చేశారు. కేవలం సమన్వయకర్తగా మాత్రమే వ్యవహరించిందని వివరించారు. రాష్ట్రాల మధ్య పటిష్టమైన చర్చ జరిగేందుకు కేంద్రం వేదిక మాత్రమేనన్నారు.ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న నీటి సమస్యలపై దృష్టి పెట్టిన సమావేశమిది. భవిష్యత్తులో ఇలాంటి అంశాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఈ చర్చ జరిగింది. రాష్ట్రాల మధ్య సమన్వయం పెరగాలనేదే దీని ప్రధాన ఉద్దేశమని రేవంత్ చెప్పారు.సమావేశంలో బనకచర్ల ప్రాజెక్టుపై ఎలాంటి చర్చ జరగలేదని రేవంత్ తెలిపారు. ఆ ప్రాజెక్టు నిర్మాణానికి ఏ ప్రతిపాదన కూడా రాలేదన్నారు. ప్రతిపాదనే రానపోతే ఆపాలని భావించొద్దని రేవంత్ స్పష్టం చేశారు. ఇది కేవలం ఒక సమన్వయ సమావేశమేనన్నారు.తెలుగు రాష్ట్రాల మధ్య నీటి వివాదాల పరిష్కారానికి కొత్త కమిటీ ఏర్పాటుచేయనున్నారు. అధికారులు, ఇంజినీర్లతో కూడిన ఈ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ కమిటీ సమస్యలపై లోతుగా అధ్యయనం చేస్తుందని తెలిపారు.గతంలో కేసీఆర్ పాలనలో తెలంగాణ హక్కులను ఆంధ్రప్రదేశ్‌కు తాకట్టు పెట్టారని రేవంత్ విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తామన్నారు.ఈ సమావేశంలో కేంద్రం ఎవరి పక్షానా మాట్లాడలేదని స్పష్టం చేశారు. కేవలం సమన్వయకర్తగా మాత్రమే వ్యవహరించిందని వివరించారు. రాష్ట్రాల మధ్య పటిష్టమైన చర్చ జరిగేందుకు కేంద్రం వేదిక మాత్రమేనన్నారు.ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న నీటి సమస్యలపై దృష్టి పెట్టిన సమావేశమిది. భవిష్యత్తులో ఇలాంటి అంశాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఈ చర్చ జరిగింది. రాష్ట్రాల మధ్య సమన్వయం పెరగాలనేదే దీని ప్రధాన ఉద్దేశమని రేవంత్ చెప్పారు.

# ఏడాదిలో 10లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం

సీఎం చంద్రబాబు కీలక విజ్ఞప్తి చేశారు. రెండోవిడత నిధులను గ్రాంటుగా విడుదల చేయాలని అభ్యర్థించారు.సాస్కి కింద అదనంగా రూ.10 వేల కోట్లను కేటాయించాలని కోరారు. అలాగే రెవెన్యూ లోటు భర్తీకి 16వ ఆర్థిక సంఘానికి ఇచ్చిన వినతిని అంగీకరించాలని కూడా విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం విభజించి పదేళ్లు దాటినా.. ఇప్పటికీ ఆర్థికలోటును ఎదుర్కొంటున్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు ల నిర్మాణానికి సహకరిస్తున్నందుకు కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో సమావేశమయ్యారు.ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు సమాచారం.ముఖ్యమంత్రి రెండు రోజుల ఢిల్లీ పర్యటన లో భాగంగా ఈ సమావేశం జరిగింది. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పోలవరం ప్రాజెక్టు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు వంటి అంశాలపై ప్రధానంగా చర్చ జరిగింది.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి కేంద్రం నుంచి అదనపు నిధుల కోసం చంద్రబాబు కోరినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కూడా పాల్గొన్నారు.రాష్ట్ర విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన ఆర్థిక నష్టాలను 16వ ఆర్థిక సంఘం దృష్టిలో ఉంచుకుని నిధుల కేటాయింపులో పరిగణనలోకి తీసుకోవాలని చంద్రబాబు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రం మరింత మద్దతు అందించాలని ఆయన కోరారు.ముఖ్యంగా, రాయలసీమ ప్రాంతాన్ని కరవు నుంచి కాపాడేందుకు కేంద్రం మద్దతు అందించాలని కూడా చంద్రబాబు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అభివృద్ధి ప్రాజెక్టులపై కేంద్రం నుంచి సానుకూల స్పందన లభించినట్లు తెలుస్తోంది.ఈ భేటీలో కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు , ఇతర తెలుగుదేశం పార్టీ ఎంపీలు కూడా పాల్గొన్నారు

ఏపీలో తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏడాదిలో 10లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని సీఎం చంద్రబాబు తెలిపారు. వచ్చే ఏడాది 13 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.'స్వర్ణాంధ్రప్రదేశ్-2047'పై టాటా సంస్థల ఛైర్మన్ చంద్రశేఖరన్ నేతృత్వంలో ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ తమ నివేదికను సీఎంకు దిల్లీలో అందజేసింది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక, పారిశ్రామికాభివృద్ధికి నివేదికలో టాస్క్‌ఫోర్స్ పలు సూచనలు చేసింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు."ప్రస్తుతం కాలంలో సాంకేతికత అనేది గేమ్ ఛేంజర్. ఈ సాంకేతిక యుగంలో ప్రభుత్వాల వద్ద ప్రజల డేటా ఉంటుంది. రాష్ట్రంలో ఆగస్టు 15 నుంచి వాట్సప్‌లో మరిన్ని పౌర సేవలు అందుబాటులో వస్తాయి. కుప్పం నుంచి డిజిటల్ హెల్త్ కార్డుల కార్యక్రమం చేపడతాం. ఏపీలో చాలా అవకాశాలు ఉన్నాయి. విశాఖ, విజయవాడ, తిరుపతి వ్యాపారానికి అనుకూల నగరాలు. విశాఖకు గూగుల్ రాబోతోంది. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం పీ-4 పాలసీ తీసుకొచ్చాం" అని చంద్రబాబు వివరించారు.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ఆయన ప్రస్తావించారు.సాస్కి కింద అదనంగా రూ.10వేల కోట్లు కేటాయించాలని సీఎం కోరారు. రెవెన్యూ లోటు భర్తీకి 16వ ఆర్థిక సంఘానికి ఇచ్చిన వినతిని అంగీకరించాలని విజ్ఞప్తి చేశారు. రాజధాని అమరావతికి రెండో విడత నిధులను గ్రాంటుగా విడుదల చేయాలని అభ్యర్థించారు. విభజన కారణంగా రాష్ట్రం ఇప్పటికీ ఆర్థిక లోటును ఎదుర్కొంటోందని నిర్మల దృష్టికి చంద్రబాబు తీసుకెళ్లారు. అమరావతి, పోలవరం నిర్మాణానికి కేంద్రం సహకరిస్తున్నందుకు సీఎం ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణా వ్యతిరేకిని ముఖ్యమంత్రిగా గెలిపించినందుకు ఫలితంగా తెలంగాణ ప్రజలకి బూడిద మిగిలిందని మండిపడ్డారు. ఢిల్లీలో జరిగిన తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీలో బనకచర్ల గురించి చర్చే రాలేదని బుకాయించి, గురుదక్షిణగా గోదావరి జలాలను చంద్రబాబుకు అప్పచెప్పడం కోసమా మీరు గద్దెనెక్కింది అని ప్రశ్నించారు.జై తెలంగాణ అనడానికి ఉన్న సిగ్గు, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల హక్కులను చంద్రబాబుకి ధారపోయడానికి మాత్రం లేదా? అని నిలదీశారు.

# రైతులకు మీరేం చేశారు ? చర్చకు మేం రెడీ

అలజడులు సృష్టిస్తున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ ధ్వజమెత్తారు.సాయంత్రం ఏలూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పర్యటనల సందర్భంగా ఆయన పోలీసుల్ని కించపరిచే విధంగా మాట్లాడటం సరికాదని, జగన్ వ్యాఖ్యలపై డీజీపీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఇప్పటికైనా మేల్కోవాలని, జగన్ వల్ల ఎంత నష్టం, ఎలాంటి నష్టం జరుగుతుందో గమనించాలని సూచించారు.అధికారంలో ఉండగా రోడ్లపై గుంతల్ని పూడ్చలేని జగన్.. ఇప్పుడు ఎన్నికల హామీలపై మాట్లాడటం సరికాదన్నారు. వైసీపీ హయాంలో మద్యపాన నిషేధం చేస్తామని చెప్పి.. నకిలీ బ్రాండ్లతో అనేకమందిని పొట్టన పెట్టుకున్నారని, ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వం వైసీపీ అని విమర్శించారు. సమయం పట్టినా.. ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని, ప్రజలు తమపై నమ్మకంతోనే గెలిపించారని తెలిపారు. తాము హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపిస్తున్న జగన్.. రైతుల కోసం ఏం చేశారో చర్చించేందుకు సిద్ధమా అని సవాల్ విసిరారు.గత పాలనలో రైతులకు రూ.1674 కోట్ల ధాన్యం బకాయిల్ని ఎగ్గొట్టి, గోదావరి జిల్లాలో క్రాప్ హాలిడే ప్రకటించి నరకం చూపించారని మంత్రి ఆరోపించారు. కూటమి సర్కార్ ఖరీఫ్, రబీ సీజన్లలో రూ.12,857 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసిందని, రూ.12 వేల కోట్లను 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమచేశామని వివరించారు. మరో వెయ్యికోట్ల రూపాయల్ని 40 రోజుల్లో జమచేశామని, జగన్ ఈ వాస్తవాల్ని గ్రహించి మాట్లాడాలని సూచించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కానూరు సివిల్ సప్లై భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, జగన్ అవగాహన, బాధ్యత లేకుండా మాట్లాడుతూ అబద్ధాల ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. "రైతుల కోసం మీరు ఏం చేశారో చర్చకు సిద్ధమా?" అని ఆయన జగన్‌కు సవాల్ విసిరారు.మంత్రి మనోహర్ మాట్లాడుతూ, జగన్ ప్రజల తీర్పును అర్థం చేసుకోవాలని, ప్రజలు ఐదేళ్లకు ఒకసారి అధికారం ఇస్తారని జగన్ మరిచిపోయారా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో గుంతలు కూడా పూడ్చలేకపోయిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మద్యపాన నిషేధం, అమ్మ ఒడి వంటి హామీలను జగన్ ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు.జగన్ పాలనలో రైతులకు రూ.1674 కోట్ల ధాన్యం బకాయిలు ఎగ్గొట్టారని, గోదావరి జిల్లాలో క్రాఫ్ హాలిడే ప్రకటించి రైతులకు నరకం చూపించారని మంత్రి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఖరీఫ్, రబీ సీజన్లలో రూ.12,857 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేసిందని, ఇందులో రూ.12,000 కోట్లు 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. కొంత ఆలస్యంతో రూ.1,000 కోట్లు 40 రోజుల్లో జమ చేశామన్నారు. జగన్ ఈ విషయంలో అవగాహన పెంచుకోవాలని, గూగుల్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమాచారం ద్వారా వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు.జగన్ బెంగళూరు నుంచి పనిచేస్తూ, నెలకు ఒకసారి రాష్ట్రానికి వచ్చి పర్యటనల పేరుతో అలజడి సృష్టిస్తున్నారని మంత్రి ఆరోపించారు. చిత్తూరు జిల్లా పర్యటనలో రాజకీయ లబ్ధి కోసం సమాజంలో చీలిక తెచ్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. జగన్ పాలన ప్రజలకు నచ్చకే 11 సీట్లకు పరిమితమయ్యారని, ప్రజలు కూటమి ప్రభుత్వానికి భారీ మెజారిటీ ఇచ్చారని గుర్తు చేశారు.పవిత్రమైన పంటను రోడ్డుపై వేసి ట్రాక్టర్లతోప్రాజెక్టులపై కూటమి ప్రభుత్వం ఎంత చేస్తుందో ప్రజలు చూస్తారని మంత్రి అన్నారు.

# 'గాలిలో గెలిచిన గాలిగాడు.. కౌన్సిలర్‌కు ఎక్కువ.. ఎమ్మెల్యేకు తక్కువ'

ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేయలేదు. రాజంపేట నుంచి తిరుపతి మీదుగా నగరికు వచ్చి తమిళనాడుకు టిప్పర్లతో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. ఏడాదిగా పోలీసులు, మైనింగ్ అధికారులు ఏం చేస్తున్నారు?" అంటూ ఆర్కే రోజా ప్రశ్నించారుసుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పినా కానీ సోషల్ మీడియా యాక్టివిస్టులను అక్రమ అరెస్టులు చేస్తున్నారు. ఎమ్మెల్యే భాను ప్రకాష్ కౌన్సిలర్‌కు ఎక్కువ, ఎమ్మెల్యేకు తక్కువ. నగరి నియోజకవర్గం అక్రమ మైనింగ్, గంజాయికి అడ్డగా మారింది. నువ్వు చేసిన అక్రమాలు బయటకు తీస్తా.. నీ అవినీతి బయటకు కక్కిస్తా. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేసిన మోసాలు ప్రజలు తెలుసుకున్నారు. తప్పుడు కేసులు కు భయపడం. మాకు వైఎస్ జగన్ అండగా ఉన్నారు. లక్ష 86 వేల కోట్లు అప్పులు చేసి చెత్త రికార్డు నమోదు చేశారు సీఎం చంద్రబాబు. వీళ్లను నమ్మి తప్పుడు కేసులు పెడుతున్న అధికారులు కచ్చితంగా శిక్ష అనుభవిస్తారు" అని ఆర్కే రోజా హెచ్చరించారు.వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులతో వేధించడంపై పుత్తూరు కోర్టు వద్ద పోలీసులను మాజీ మంత్రి ఆర్కే రోజా నిలదీశారు. టీడీపీ, జనసేన కూటమి దిగజారుడు రాజకీయాల చేస్తున్నాయని.. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్నవారిపై తప్పుడు కేసులు పెడతున్నారని మండిపడ్డారు.గాలిలో గెలిచిన గాలిగాడు నగరి ఎమ్మెల్యే భాను ప్రకాష్. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేయలేదు. రాజంపేట నుంచి తిరుపతి మీదుగా నగరికు వచ్చి తమిళనాడుకు టిప్పర్లతో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. ఏడాదిగా పోలీసులు, మైనింగ్ అధికారులు ఏం చేస్తున్నారు?" అంటూ ఆర్కే రోజా ప్రశ్నించారుసుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పినా కానీ సోషల్ మీడియా యాక్టివిస్టులను అక్రమ అరెస్టులు చేస్తున్నారు. ఎమ్మెల్యే భాను ప్రకాష్ కౌన్సిలర్‌కు ఎక్కువ, ఎమ్మెల్యేకు తక్కువ. నగరి నియోజకవర్గం అక్రమ మైనింగ్, గంజాయికి అడ్డగా మారింది. నువ్వు చేసిన అక్రమాలు బయటకు తీస్తా.. నీ అవినీతి బయటకు కక్కిస్తా. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేసిన మోసాలు ప్రజలు తెలుసుకున్నారు. తప్పుడు కేసులు కు భయపడం. మాకు వైఎస్ జగన్ అండగా ఉన్నారు. లక్ష 86 వేల కోట్లు అప్పులు చేసి చెత్త రికార్డు నమోదు చేశారు సీఎం చంద్రబాబు. వీళ్లను నమ్మి తప్పుడు కేసులు పెడుతున్న అధికారులు కచ్చితంగా శిక్ష అనుభవిస్తారు" అని ఆర్కే రోజా హెచ్చరించారు.బనకచర్ల ప్రాజెక్టు గురించి అన్నారు. రేవంత్, ఉత్తమ్ ల మీడియా సమావేశం కంటే ముందే ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు బనకచర్ల ప్రాజెక్టుపై కమిటీ వేశామని ప్రకటించారన్నారు.లోపల జరిగింది దాచి, ప్రజలకు బాహాటంగా అబద్దాలు చెప్పినందుకు తెలంగాణకు రేవంత్ భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. రేవంత్ రెడ్డి బాబుకు శిష్యుడు కాబట్టి అలా చెబుతున్నాడని, మరి ఉత్తమ్ కుమార్ బుద్ధి ఏమైందని నిలదీశారు. తెలంగాణాలో కాంగ్రెస్ పాలన నడవడం లేదని, టీడీపీ-బీజేపీ రిమోట్ పాలన నడుస్తుందని ఎద్దేవా చేసారు.

# వచ్చే నెలలో మోదీ చైనా పర్యటన!



నగరంలో జరిగే షాంఘై సహకార సంస్థ(ఎస్సీఓ) సదస్సులో ప్రధాని మోదీ పాల్గొంటారని సమాచారం. 2020 జూన్‌లో జరిగిన భారత్, చైనా జవాన్ల భీకర ఘర్షణ తర్వాత మోదీ చైనాకు వెళు ్ఒడడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఆయన చివరిసారిగా 2019లో చైనాలో పర్యటించారు. గల్వాన్ లోయ ఘటన తర్వాత భారత్‌చైనా ద్వైపాక్షిక సంబంధాలు క్షీణించాయి. సంబంధాలు పునరుద్ధరించుకోవాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఈ విషయంలో మోదీ చైనా పర్యటన కీలకమైన ముందడుగు అవుతుందని దౌత్య నిపుణులు అంచనా వేస్తున్నారు. మోదీ చైనా పర్యటన సందర్భంగా చైనా అధినేత షీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం ఉంది. చైనాలో ఎస్సీఓ సదస్సు నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ సహా సభ్యదేశాల అధినేలతో మోదీ భేటీ అవుతారు. చైనా పర్యటన కంటే ముందు ప్రధానమంత్రి జపాన్‌లో పర్యటిస్తారని సమాచారం. మోదీ ప్రధానమంత్రి హోదాలో ఇప్పటిదాకా ఐదు సార్లు చైనాలో పర్యటించారు. దేశ విదేశాల్లో షీ జిన్‌పింగ్‌తో 18 సార్లు సమావేశమయ్యారు. మరోవైపు భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ మంగళవారం చైనా అధినేత జిన్‌పింగ్‌తో భేటీ అయిన సంగతి తెలిసిందే. భారత్%-%చైనా సంబంధాలపై వారు చర్చించారు.

## దమ్ముంటే జగన్ ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి




ఏడాదికి పైగా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ అసమర్థ పాలనపై ప్రతిపక్షనేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మీడియా ద్వారా సంధించిన ప్రశ్నలకు జవాబు చెప్పే దమ్ము, ధైర్యం కూటమి నేతలకు ఉందా? అంటూ యర్రగొండపాలెం ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ సవాల్ చేశారు.తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్ జగన్ ప్రశ్నలకు బదులివ్వలేక వైఎస్సార్‌సీపీ పైనా, వైఎస్ జగన్ పైనా వ్యక్తిగత దూషణలకు దిగడం సిగ్గుచేటని అన్నారు. అక్రమ కేసులతో, ఎల్లో మీడియా ద్వారా విష ప్రచారంతో వైఎస్సార్‌సీపీని నిలువరించాలనుకోవడం చంద్రబాబు, లోకేష్‌ల అవివేకమని మండిపడ్డారు. ఇంకా ఆయనేమన్నారంటే..కూటమి ప్రభుత్వం విషపు కత్తులకు తేనె పూసి, వాస్తవాలను వక్రీకరిస్తూ, అవాస్తవాలను విస్తృతంగా ప్రచారం చేస్తోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మీద విషం చిమ్ముతూ ప్రజల్లో విష గుళికలు చల్లడం టీడీపీకి నిత్యకృత్యమైపోయింది. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ మా పార్టీ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రెస్‌మీట్‌లో ప్రభుత్వానికి అనేక ప్రశ్నలను సంధించారు. వాటికి కూటమి దగ్గర సమాధానాలు లేక ఆయన మీద నిందలు మోపడానికి పచ్చ బ్యాచ్ సిద్ధమైపోయింది.ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే సమాధానం ఇచ్చుకోలేని దుస్థితిలోకి వెళ్లిన చంద్రబాబు. కొంతమంది దళిత సామాజికవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులను మీడియా ముందుకు పంపించి వ్యక్తిగత దాడికి దిగుతున్నారు. ఒక్క సంక్షేమ పథకం కూడా ఇవ్వకుండా అప్పులు తెచ్చిన ఈ డబ్బంతా ఏమైందని వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే.. ప్రభుత్వం తరపున నాదెండ్ల మనోహర్, వర్ల రామయ్య, హోంమంత్రి అనిత వంటి వారు మాట్లాడినా ఏ ఒక్కరూ సూటిగా సమాధానం చెప్పలేకపోయారు.

## ఇజ్రాయెల్ ఓ క్యాన్సర్ కణితి లాంటిది

టెల్ అవీవ్ ఓ క్యాన్సర్ కణితి వంటిదన్నారు. వాషింగ్టన్ చెప్పుచేతల్లో నడుచుకుంటుందని ధ్వజమెత్తారు. ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం జరిగి, అటు అమెరికాతో అణు చర్చలు జరపనున్న వేళ సుప్రీం లీడర్ ఈ విధంగా స్పందించారు.అమెరికా, ఇజ్రాయెల్‌తో గొప్పగా పోరాటం చేశామన్న సుప్రీం లీడర్.. మళ్లీ ఎలాంటి దాడులు జరిగినా దీటుగా ప్రతిస్పందించేందుకు ఇరాన్ సిద్ధంగా ఉందన్నారుఇటీవల 12 రోజుల పాటు జరిగిన యుద్ధంలో జోక్యం చేసుకున్న అమెరికా.. ఇరాన్‌లో అణు కేంద్రాలే లక్ష్యంగా దాడులు జరిపిన సంగతి తెలిసిందే. అదే సమయంలో ఇరాన్‌కు చెందిన అనేక మంది అణు శాస్త్రవేత్తలు, వందలాది మంది పౌరులను నెతన్యాహు సైన్యం అంతమొందించింది. మొత్తంగా దాదాపు 1060 మంది చనిపోయినట్లు అంచనా. వీటికి ప్రతిస్పందనగా ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌పై డ్రోన్లు, క్షిపణులతో దాడులు జరిపింది. ఆ ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా దాడులు చేయడం, అనంతరం ఇజ్రాయెల్-ఇరాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించిన విషయం తెలిసిందే.

## నాకేదైనా జరిగితే ఆర్మీ చీఫ్‌దే బాధ్యత

అనేక కేసులు ఎదుర్కొంటున్న ఇమ్రాన్ ఖాన్.. 2023 ఆగస్టు నుంచి జైలుకే పరిమితమైన విషయం తెలిసిందే. తమ నేతను విడుదల చేయాలంటూ ప్రభుత్వం, సైన్యంపై ఒత్తిడి తెచ్చేందుకు ఇమ్రాన్‌కు చెందిన 'పాకిస్థాన్ తెహ్రీకే ఇన్సాఫ్' పార్టీ శ్రేణులు దేశవ్యాప్తంగా నిరసనలకు సిద్ధమవుతున్న తరుణంలో ఆయన ఈ తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం.జైల్లో నేను ఎదుర్కొంటున్న వేధింపులు ఇటీవలి కాలంలో మరింత ఎక్కువయ్యాయి. నా సతీమణి బుష్రా బీబీదీ ఇదే పరిస్థితి. ఆమె జైలు గదిలోని టీవీ కూడా నిలిపేశారు. మా ఇద్దరి ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారు. హంతకులు, ఉగ్రవాదులను మా కన్నా మెరుగైన పరిస్థితుల్లో ఉంచుతున్నారు" అని ఇమ్రాన్ ఖాన్ ఆరోపించారు. ఆర్మీ చీఫ్ అసీం మునీర్ కనుసన్నల్లోనే ఇదంతా జరుగుతున్నట్లు తనకు తెలుసన్నారు. జైలులో తనకేదైనా జరిగితే.. ఆయన్నే జవాబుదారీ చేయాలని పార్టీ నేతలకు సూచించారు."గతంలో జరిగిన సంఘటనలను మనసులో పెట్టుకుని.. నా సతీమణి విషయంలో అసీం మునీర్ వ్యక్తిగత ద్వేషం ప్రదర్శిస్తున్నారు. ఆమెను లక్ష్యంగా చేసుకుని నాపై ఒత్తిడి తీసుకురావడమే ఆయన లక్ష్యం. జీవితాంతం జైల్లో గడిపేందుకు సిద్ధమే.. కానీ, నిరంకుశత్వం, అణచివేత ముందు తలొగ్గే ప్రసక్తే లేదు. దేశ ప్రజలకూ ఇదే విషయం చెబుతున్నా. చర్చల సమయం ముగిసింది. దేశవ్యాప్తంగా నిరసనలకు సమయం ఆసన్నమైంది" అని ఇమ్రాన్ పేర్కొన్నారు.

## ఇండోనేషియా తోవలో భారత్

భారత్ పయనిస్తున్నదని అన్నారు. వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకునేందుకు లేదా ఏకపక్ష సుంకాలను ఎదుర్కోనేందుకు ట్రంప్ నిర్ణయించిన ఆగస్టు ఒకటి గడువుకు ముందే దీనిపై భారత్-అమెరికాల మధ్య చర్చలు జరుగుతున్నాయి.ఇండోనేషియాతో తాను ప్రకటించిన వాణిజ్య ఒప్పందం మాదిరిగనే భారత్ కూడా ఇదే మార్గంలో పనిచేస్తున్నదని, ఇది అమెరికా, భారత మార్కెట్‌లకు అత్యధిక లబ్ధి చేకూరుస్తుందని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా- ఇండోనేషియా వాణిజ్య ఒప్పందం ప్రకారం అమెరికాలోకి దిగుమతులపై 19 శాతం సుంకం ఉంటుంది. అయితే అమెరికా నుండి ఇండోనేషియాకు ఎగుమతులపై ఎటువంటి సుంకం ఉండదని వాషింగ్టన్‌లో ట్రంప్ ప్రకటించారు. భారత్ కూడా ఇదే మార్గంలో పనిచేస్తోందని, భారత్‌తో ఇదే విధమైన ఒప్పందం కుదుర్చుకోబోతున్నామన్నారు.ఆగస్టు 1 నాటికి ఒప్పందం కుదుర్చుకోకపోతే 35 శాతం వరకు సుంకాలు విధిస్తామని ట్రంప్ యూరోపియన్ యూనియన్‌కు లేఖలు పంపారు.

## సొమ్ములు మావి.. సోకులు మీవా..?

మదనపురం మండల పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ డీకే అరుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సొమ్ములు ఒకరివి సోకులు ఇంకొకరివి అన్నట్లే ఉంది ఇక్కడి నేతల తీరు అని అన్నారు. కేంద్రం నిధులతో దేవరకద్ర మండలం జీనుగురాల గ్రామంలో అంగన్వాడి భవనం నిర్మిస్తే పెద్దపెద్ద ఫోటోలు వేసుకుని తనకు చెప్పకుండా శంకుస్థాపన ఎలా చేస్తారు అని సీరియస్ అయ్యారు. సొమ్ములు కేంద్రానివి , సోకులు రాష్ట్రానివా అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రుణమాఫీ అన్నారు ఇప్పటివరకు చేయలేదు, మహిళలకు రూ.2500 ఇస్తామన్నారు ఇవ్వలేదు.చదువుకుంటున్న కాలేజీ పిల్లలకు స్కూటీలు ఇంకా ఇవ్వలేదనీ అన్నారు.

## రాష్ట్రపతికి బిల్లు పంపి ఆమోదించమని అడిగారా?

అభిప్రాయాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను గవర్నర్‌కు పంపడం దురదృష్టకరమన్నారు. 2015 డిసెంబర్‌లో కేసీఆర్ హయాంలో తెచ్చిన ఆర్డినెన్స్‌కు సవరణ చేస్తూ మరో ఆర్డినెన్స్‌ను గవర్నర్‌కు పంపారని తెలిపారు. అసెంబ్లీలో పాస్ చేసిన బిల్లును గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి పంపారని.. బిల్లు పెండింగ్‌లో ఉండగానే గవర్నర్ దగ్గరకు అదే అంశంపై ఆర్డినెన్స్ పంపారని.. కేసీఆర్ ఆర్డినెన్స్ తెస్తే హైకోర్టు, సుప్రీంకోర్టులు కొట్టేశాయని తెలిపారు.స్వప్న రెడ్డి అనే కాంగ్రెస్ నాయకురాలు కేసీఆర్ ఆర్డినెన్స్‌పై కోర్టుకెళ్లారని, కళ్ల ముందు ఈ అనుభవం ఉండగా ఆర్డినెన్స్ ఎలా పంపిస్తారని ప్రశ్నించారు. తమిళనాడు తరహాలో తొమ్మిదో షెడ్యూల్‌లో రిజర్వేషన్లను చేర్చడం తప్ప మరో మార్గం లేదన్నారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీహరికి రెవెన్యూ శాఖ ఇవ్వాలని.. బీసీలకు మంత్రి పదవులు ఇవ్వడంతోపాటు కీలక శాఖలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## దేవుడు సాక్షిగా చెబుతున్నా.. నాకు సంబంధం లేదు'

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి వేకువజామున దర్శించుకున్నారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో చెబుతున్నా రాయుడు హత్య, వినుత విషయంలో నాకు ఎలాంటి సంబంధం లేదు. రాజకీయ కోణంలో నాపై వైసీపీ అభాండాలు వేస్తోంది" అని చెప్పారు. దేవుడు సాక్షిగా తనకు రాయుడు హత్య కేసులో ఎలాంటి సంబంధం లేదని టీడీపీ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిఅన్నారు.కాగా, శ్రీకాళహస్తి మాజీ జనసేన నేత కోట వినుత కారు డ్రైవర్ రాయుడు హత్య కేసులో సుధీర్ రెడ్డి ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఇదిలా ఉంటే.. శ్రీకాళహస్తి జనసేన ఇన్‌ఛార్జి కోట వినుత వద్ద డ్రైవర్ గా పనిచేసిన శ్రీనివాసులు అలియాస్ రాయుడు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో శ్రీనివాసులుది హత్యేనని అతని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే.. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వినుతను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు జనసేన ప్రకటించిన విషయం తెలిసిందే.

## తెలంగాణకు రావాల్సిన నీటి చుక్కను కూడా మా ప్రభుత్వం వదులుకోదు

గడచిన కొన్ని రోజుల నుంచి గోదావరి, కృష్ణా పరివాహక ప్రాంతానికి సంబంధించిన అనేక అంశాల మీద వాడి వేడి చర్చ నడుస్తుందని రాష్ట్ర రెవిన్యూ, పౌరసరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ములకలపల్లి మండలం తిమ్మంపేట లో ఏర్పటు చేసిన సమావేశంలో ఆయన అప్పటి రాష్ట్ర ప్రభుత్వం, మోడీ నాయకత్వంలోని కేంధ్ర ప్రభత్వంపై ఆశక్తికర వ్యాక్యలు చేశారు. ఆనాటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కు సంబంధించి ఈ రెండు నదులు, వాటి పై ఉన్న ఉపనదుల మీద అనేక అనేక నీటి విషయాలమీద రాష్ట్ర విభజనలో, విభజన చట్టంలో పేర్కొన బడ్డ అనేక చట్టాల విషయంలో పెద్దన్న పాత్ర పోషించాల్సిన కేంద్ర ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఏనాడు మాట్లాడలేదన్నారు.మాట్లాడినా ఏదో మొక్కు బడిగా వారి స్వలాభం కోసం వారి రాజకీయ లబ్ధికోసం ఈ రెండు నదులకు సంబంధించిన అంశాలని పరిష్కరించకుండా వారి చేతుల్లో పెట్టుకొని ఉంచారన్నారు.

## ప్రియాంక గాంధీ భర్తపై ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ

షికోపూర్ భూముల వ్యవహారానికి సంబంధించిన కేసులో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రాపై ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసుకు సంబంధించి ఆయనను పలుమార్లు ఈడీ విచారణకు పిలిచి ప్రశ్నించింది.ఈడీ తెలిపిన వివరాల ప్రకారం, వాద్రాకు చెందిన కంపెనీ 2008లో గురుగ్రామ్‌లోని షికోపూర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ. 7.5 కోట్లు. ఆ తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ కంపెనీ డీఎల్ఎఫ్‌కు రూ. 58 కోట్లకు విక్రయించింది. ఈ డీల్‌పై మనీలాండరింగ్ ఆరోపణలు వచ్చాయి.దీంతో ఈడీ విచారణ జరుగుతోంది. ఈ కేసుకు సంబంధించి 2018లో రాబర్ట్ వాద్రాపై ఎఫ్ఐఆర్ నమోదైంది. వాద్రాతో పాటు నాటి హర్యానా ముఖ్యమంత్రి భూపేందర్ సింగ్ హుడా, రియాల్టీ సంస్థ డీఎల్ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేరును ఇందులో ప్రస్తావించారు. ఇందులో అవినీతి, ఫోర్జరీ చీటింగ్ తదితర నేరాలు నమోదయ్యాయి.

## 'ఆకాశ్ ప్రైమ్' ను విజయవంతంగా పరీక్షించిన భారత సైన్యం

దేశీయంగా అభివృద్ధి చేసిన ఆకాశ్ ప్రైమ్ సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైల్ వ్యవస్థను భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. నిన్న లడఖ్‌లో సముద్రమట్టానికి 15 వేల అడుగుల ఎత్తులో భారత ఆర్మీ గగనతల లక్ష్యాలను ఛేదించే ఆకాశ్ ప్రైమ్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది.క్షిపణిని అభివృద్ధి చేసిన రక్షణ పరిశోధనాభివృద్ధి సంస్థ (డీఆర్డీఓ) సీనియర్ అధికారుల సమక్షంలో ఈ ప్రయోగ పరీక్షలు పూర్తయ్యాయి. దీంతో భారత సైనిక దళాల వైమానిక రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించే దిశలో మరో కీలక విజయాన్ని సాధించినట్లు అయింది.గగనతలంలో వేగంగా భిన్న దశల్లో కదిలే రెండు లక్ష్యాలను ఆకాశ్ ప్రైమ్ మిస్సైల్ అత్యంత ఖచ్చితత్వంతో ఛేదించింది. అననుకూల వాతావరణంలోనూ పూర్తి సమర్థతతో పనిచేసి ఆకాశ్ క్షిపణి తన సత్తా చాటింది. భారత సైన్యంలోని మూడో, నాలుగో ఆకాశ్ రెజిమెంట్లలో ఈ కొత్త ఆకాశ్ ప్రైమ్ క్షిపణులను ప్రవేశపెట్టే అవకాశం ఉంది.ఇది కొత్తగా పరీక్షించబడిన వ్యవస్థ కాదు.

అఖండ భూమి

శుక్రవారం 18-07-2025

# బల్ల కృష్ణాపురం గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో

ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర.



**పార్వతీపురం మన్యం జిల్లా ప్రతినిధి జూలై 17 (అఖండ భూమి న్యూస్):** దత్తి మహేశ్వరరావు పార్వతీపురం : సీతానగరం మండలానికి ఆయువుపట్టు లాంటి బల్ల కృష్ణాపురం సహా సమీప 5 గ్రామాల ప్రజల తాగునీటి సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర హామీ ఇచ్చారు. సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం బాలకృష్ణాపురంలో గురువారం వేడుకగా సాగింది గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు వందలాది మంది ప్రజలు బాణాసంచా కాల్పులు పూలవర్షం భాజా భజంత్రీలతో ఘన స్వాగతం పలికారు ప్రజల హర్షద్వానాల మధ్య గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే ప్రజలను కలిసి వారి యోగక్షేమాలు కష్ట సుఖాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాల గురించి ఆరా తీశారు గత ఏడాది కాలంలో చంద్రబాబు ప్రభుత్వం పాలన గురించి ప్రజల నుండి అభిప్రాయం సేకరించారు గ్రామానికి చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి ప్రజల నుండి వివరాలు సేకరించారు అనంతరం మాట్లాడుతూ బల్ల కృష్ణాపురం గ్రామం ఒకప్పుడు ప్రతిపక్షాలకు కంచుకోట అని ఇప్పుడు తెలుగుదేశం పార్టీకి సొంతమైందని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా తనను, ముఖ్యమంత్రిగా చంద్రబాబును ఎంతగానో అభిమానిస్తున్న ఈ గ్రామ ప్రజల రుణం తీర్చుకునేందుకు శాయ శక్తులా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు గతంలో తాగడానికి నీరు లేక ప్రజలు ఎంతో ఇబ్బంది పడే వారని, ఇప్పుడు ఇంటింటికి తాగునీరు సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు ఇకపై రెండు పూటలా నీరు సరఫరా చేస్తామని, భవిష్యత్తులో 24 గంటలు నీరు సరఫరాకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు దేశంలో ఎక్కడా లేనివిధంగా వృద్ధులకు 4000 వికలాంగులకు 15000 పెన్షన్ అందిస్తున్న చంద్రబాబు, ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతారని పేర్కొన్నారు.

## గాదె మధుసూదన రెడ్డి జన్మదిన వేడుకలు



గాదె యువసేన ఆధ్వర్యంలో

**పిట్టలవాని పాలెం జూలై 17 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండల కేంద్రంలో వైయస్ఆర్ ఐలాండ్ సెంటర్ నందు రాష్ట్ర కార్యదర్శి మరియు పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూదన రెడ్డి జన్మదిన వేడుకలు గాదె యువసేన అభిమానుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి టపాసులు పేల్చి మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో గోవతోటి విజయ్య ర్లపాలెం మాజీ జడ్పిటిసి మరుప్రోలు శివారెడ్డి కుంచల వీరరాఘవరెడ్డిడేగల రవి రెడ్డి అలవల అశోక్ రెడ్డి పులుగు గోపిరెడ్డి గోవతోటి అజయ్ దోమ శ్రీనివాసు రెడ్డి చేబ్రోలు రవికుమార్ డేగల దుర్గారెడ్డి పులి దినేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సంగుపాలె కోడూరు వైయస్సార్సీపి గ్రామ పార్టీ అధ్యక్షుడిగా పారె ధనుంజయ్ ఏకగ్రీవం ఎన్నిక



**జూలై 17 (అఖండ భూమి న్యూస్):** పిట్టల వాని మండలంలోని సంగు పాలెం కోడూరు గ్రామంలో గురువారం మండల పార్టీ అధ్యక్షులు ఉయ్యూరు ల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సంగు పాలెం కోడూరు గ్రామ పార్టీ అధ్యక్షులు గా పారె ధనుంజయరావు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పారె ధనుంజయ రావు మాట్లాడుతూ బాపట్ల మాజీ శాసనసభ్యులు కోన రఘుపతికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమాని కి సహకరించిన వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీ సభ్యులకు కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ షేక్ బాజీ వైఎస్ఆర్సిపి ఎస్ సి ఎల్ బాపట్ల జిల్లా అధ్యక్షులు బడుగు ప్రకాష్ వైఎస్ఆర్సిపి మండల యూత్ ప్రెసిడెంట్ షేక్ మౌలాలి చందోలు సర్పంచ్ మునీర్ సంఘ పాలెం కోడూరు గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీ విద్యార్థి వెంకటరాజు కు మొబైల్ బహుకరణ



**ఆలమూరు,జూలై 17(అఖండ భూమి న్యూస్):** జేఈఈ ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభను కనబర్చి దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని ఐఐటి కళాశాలలో సీటు సాధించిన తోట మోహన్ నాగ వీర వెంకటరాజుకు మొబైల్ బహుకరణ జరిగింది. గ్రామానికి చెందిన వ్యాపారవేత్త, మదర్ యూత్ అధ్యక్షులు సూరపురెడ్డి సతీష్ గురువారం విద్యార్థి ప్రతిభకు మెచ్చి సుమారు రూ 20 వేలు విలువైన ఆండ్రాయిడ్ ఫోన్ ను అందజేసారు. ప్రతిష్టాత్మక ఐఐటీ సీటు సాధించి గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చిన వెంకటరాజును ఆయన అభినందించారు. ఈ సందర్భంగా తమ కుమారుడికి మొబైల్ ను బహుకరించిన మదర్ యూత్ అధ్యక్షులు సతీష్ కు వెంకటరాజు తల్లిదండ్రులైన గ్రామ సర్పంచ్ భవానీ వెంకటేశ్వర్లు దంపతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

## మంత్రి నారా లోకేష్ ను మర్యాద పూర్వకంగా కలిసిన కృష్ణ చైతన్య

బిజెపి యువ మోర్చా స్టేట్ ట్రెజరర్ కృష్ణ చైతన్య



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో జూలై 17 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను తాడేపల్లి పార్టీ ఆఫీసులో బిజెపి యువ మోర్చా స్టేట్ ట్రెజరర్ కృష్ణ చైతన్య మర్యాదపూర్వక కలిసి బాపట్ల నియోజకవర్గం లో ఉన్న సమస్యలు రాష్ట్రవ్యాప్తంగా టీచర్స్ సమస్యల గురించి కృష్ణ చైతన్య వివరించారుమంత్రి నారా లోకేష్ స్థానకూలంగా స్పందించారు అని తెలియజేశారు

# నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్ ఫీజు వసూలు చేస్తూన్న ఎస్ పి ఆర్ పాటశాల పై చర్యలు తీసుకోవాలి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 17 (అఖండ భూమి న్యూస్):** అడ్మిషన్ పేరుతో వసూలు చేసిన ఫిజులను వెనక్కి ఇవ్వాలని పాఠశాల ఆవరణలో ప్లకార్డులుతో గురువారం నిరసన చేశారు. నూతన గవర్నింగ్ బాడీని ఏర్పాటు చేసిన తరువాతనే ఫీజులు వసూలు చేయాలనీ డిమాండ్ చేశారు. పాఠశాల కార్యాలయంలో డిమాండ్ నోటీస్ అతికించి నిరసన తెలిపారు తెలిపారు. ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఐరేని సందీప్ కుమార్ , బివిఎం రాష్ట్ర కార్యదర్శి డీటెయిల్స్, ఎస్ఎఫ్ఐ అరుణ్ కుమార్ , యశ్వంత్, బుల్లెట్ స్టాలిన్ , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎస్ పి ఆర్ పాఠశాల నిబంధన విరుద్ధంగా పాఠశాలలో అడ్మిషన్ పేరుతో 5000 రూపాయలు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం అడ్మిషన్ ఫీజును వసూలు చేయొద్దని చెప్పిన ఏకపక్ష నిర్ణయంతో ఇష్టానుసారంగా వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు..విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ప్లకాడ్స్ అంటించడం జరిగింది. అనంతరం పాఠశాల యాజమాన్యంకు డిమాండ్ నోటీసు ఇవ్వడం జరిగింది అన్నారు. గవర్నింగ్ బాడీలో యాజమాన్యం తమ కుటుంబ సభ్యుల పేరుతో అనుచరులతో కమిటీని ఏర్పాటు చేసి వేలాది రూపాయల ఫీజులు వసూలు చేసుకునేలా నిర్ణయించడం జరిగింది. ఈ కమిటీ విద్య హక్కు చట్టానికి విరుద్ధంగా ఉందని కమిటీని వెంటనే రద్దుచేసి ఓపెన్ గవర్నింగ్ బాడీని ఏర్పాటు చేసి తల్లిదండ్రులను, విద్యావంతులను ,ప్రభుత్వ అధికారులతో కలిసి ఫీజులను నిర్ణయించాలన్నారు. ఆ ఫీజులను మాత్రమే వసూలు చేయాలన్నారు. దిశా ప్రోగ్రాం పేరుతో అదనంగా 15000 నుంచి 20వేల వరకు వసూలు చేస్తున్నారన్నారు.అలాగే అడ్మిషన్ పేరుతో వసూలు చేసిన డబ్బులను వెంటనే వాపాస్ ఇవ్వాలి అన్నారు.పుస్తకాల పేరుతో వ్యాపారం చేయడం సరికాదని 30% విద్యార్థులకు డిస్కౌంట్ ఇవ్వాలని అన్నారు. వెంటనే జిల్లా విద్య శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మేము చెప్పిన డిమాండ్ లను అమలు చేయకపోతే భౌతిక దాడుల సైతం వెనకాడమని దానికి పూర్తి బాధ్యత పాఠశాల యజమాన్యజమని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఐరెని సందీప్ కుమార్, బివిఎం రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్,యశ్వంత్,బులెట్, స్టాలిన్,అందుకుల అనిల్,శ్యామ్ టీంకు, సూఫీయాన్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్







**యాదగిరిగుట్ట జూలై 17 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ఉన్నతనంగా ఏర్పాటు చేసిన అగ్నిమాపక కేంద్ర కార్యాలయాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఎమ్మెల్సీ నెలకంటి సత్యం, జిల్లా కలెక్టర్ హనుమంత రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు అగ్నిమాపక పోలీసులు అందజేసిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం అగ్నిమాపక వాహనాలను, పనిముట్లు, పరికరాలు, యంత్రాలను పరిశీలించారు. అనంతరం సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఎక్కడ ప్రమాదం, విపత్తులు ఎదురైన మొదటగా స్పందించే శాఖ అగ్నిమాపక శాఖ అని అన్నారు, ఈ అగ్నిమాపక శాఖ ఉన్న పేరును 2009 లో రాష్ట్ర విపత్తులు స్పందన, అగ్నిమాపక శాఖగా పేరు మార్చారని గుర్తు చేశారు. ఇటువంటి ప్రముఖ పుణ్యక్షేత్రంలో ఇలాంటి భవన నిర్మాణం కోసం ముందుకు వచ్చిన పలు సంస్థలకు అభినందనలు తెలిపారు. తమ సంస్థ సంపాదించిన దాంట్లో విపత్తుల సమయంలో ప్రాణాలకు ప్రాణంగా పెట్టి పోరాడే వారికి ఇలాంటి భవనం నిర్మించి ఇవ్వడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు....

## బోరు మోటర్ ను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు పల్లె రమేష్ గౌడ్...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 17 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా, పల్వంచ మండలంలోని ఫరీద్ పేట్ గ్రామం 4వ , 5వ వార్డులలోసుదీర్ఘకాలంగా నెలకొన్న తాగునీటి సమస్యను గుర్తించి పాల్వంచ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లె రమేష్ గౌడ్ సత్వరమే బోరు మోటర్ ను వేయించారు. సమర్థవంతమైన పరిష్కారం లభించింది. ఈ సమస్యను గుర్తించిన వెంటనే, పల్వంచ మండల కాంగ్రెస్ అత్యంత చొరవ చూపి, తాగునీటి సరఫరాకు అవసరమైన బోరు మోటార్ , స్టార్టర్ ఏర్పాటు చేయించడం జరిగింది. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన, నిరంతరాయమైన తాగునీటి సరఫరా సాధ్యమైంది. ఆయనకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ కార్యకర్తలు, 5వ వార్డు ప్రజలు, స్థానిక నాయకులు, ఉత్సాహంగా పాల్గొన్నారు. నాయకత్వంలో ఈ ప్రాజెక్ట్ విజయవంతంగా పూర్తయినంద గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చర్య గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యల పట్ల కాంగ్రెస్ పార్టీ యొక్క నిబద్ధతను, సేవాభావాన్ని ప్రతిబింబిస్తుంది.పల్లె రమేష్ గౌడ్ మాట్లాడుతూ, “ప్రజల సమస్యలను సొంత సమస్యలుగా భావించి, వాటిని వెంటనే పరిష్కరించడం మా బాధ్యత. ఫరీద్ పేట్ గ్రామంలో తాగునీటి సమస్యను తీర్చడం ద్వారా ప్రజలకు మేలు జరుగతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాహనదారులు పోలీసులకు సహకరించాలి




**ఆలేరు జూలై 17 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రం నుండి మండలంలోని కొలనుపాకకు వెళ్లే రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు సాగుతున్న నేపథ్యంలో గురువారం నుండి ఆలేరు పట్టణం నుండి హైదరాబాద్, హనుమకొండలకు వెళ్లే ప్రధాన రహదారిని తాత్కాలికంగా మూసివేసినట్లు ట్రాఫిక్ ఎస్ఐ దేవేందర్ చెప్పారు. కొలనుపాక వైపు వెళ్లే వాహనదారులు రఘునాథపురం బ్రిడ్జి పై నుండి ప్రయాణించాల్సిందిగా సూచించారు. హైదరాబాద్ వైపు వెళ్లే, ఆలేరు పట్టణానికి వచ్చే వాహనాలు జీడికల్ అండర్పాస్ దారిని ఎంచుకోవాలని చెప్పారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు ప్రయాణికులు,వాహనదారులు సహకరించాలని కోరారు....

## అద్దె బస్సు డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం

## డిమాండ్లపైరేపు18నచర్చలలో యజమానులు, ఆర్టీసీ డిపో అధికారులు పరిష్కరించనిచో 19నుండి పోరాటం

## ఆందోళన ఉధృతం సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయం



**పార్వతిపురం మన్యం జిల్లా ప్రతినిధి జూలై 17 (అఖండ భూమి న్యూస్):** దత్తమహేశ్వరరావు పార్వతీపురం ఆర్టీసీ హెయిర్ బస్ డ్రైవర్ల డిమాండ్లపై యూనియన్ను సిఐటియు నాయకులు కార్మికుల విస్తృత సమావేశం ఈరోజు జూలై 17న ఉదయం 11 గంటలకు హయ్యర్ బస్ డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు కే.వి చారి అధ్యక్షతన పార్వతీపురం,బెలగాం సుందరయ్య భవనంలో విస్తృత సమావేశం జరిగింది యూనియన్ సిఐటియు తరుపున సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై. మన్మధరావు, జిల్లా కోశాధికారి జి వెంకటరమణ,జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు ఆయూనియన్ సెక్రటరీ టిడి ప్రసాదుట్రెజరర్ఎస్ మన్మధరావు, అశోకు రాంబాబు తదితరులు పాల్గొన్నారు. పై నాయకులు మాట్లాడుతూ డిమాండ్స్ పై మొన్న జరిగిన లేబర్ అధికారుల వద్ద చర్చలలో యజమానులకునష్టాలు వస్తున్నందున ఆయిల్ ఎక్కువ అవుతున్నందున 500రూ లు పెంచుతామని, కొన్ని బస్సులకు వెయ్యి రూపాయలు ఇస్తున్నామని అన్నారు. చాలదని యజమానులు వాదనలులో వాస్తవం లేదని కార్మికులు తెలిపారు. యజమానులకు చిత్తశుద్ధి ఉంటే మరలా అందురూ మాట్లాడి డిమాండ్లపై సానుకూలంగా స్పందించాలని సమస్యలు మాట్లాడి మరలా విడిగా యూనియన్ నాయకుల వద్దకు చర్చలకు వస్తాం అన్నారు ఇంతవరకు రాలేదు. లేబర్ కమిషనర్ సువర్ణ మేడంటనర్ లో వర్కర్లతో కలిసి చర్చలు జరగాలని తెలిపినా యజమానులు స్పందించలేదు. రేపటి లోపు యూనియన్ తో చర్చించుకుని కానీ లేక ఓనర్స్ జూలై 18 మధ్యాహ్నం 3 గంటలకు లేబర్ కమిషనర్ వద్ద చర్చిలకు యజమానులు కూడా హాజరుకావాలని ఈ ఈ మీటింగ్ లో ఓనర్లు ఒప్పందం కిరాకపోతే 19తేది నుండీ ఆందోళనపోరాటం సమ్మె ఉధృతం చేయటం జరుగుతుందని యూనియన్ నాయకులు కార్మికుల విస్తృత సమావేశం నిర్ణయించిందని నాయకులు తెలిపారు.

## నాతవరంలో వీధి వీధిలో పారిశుధ్య నిర్మూలన చేపట్టిన కార్మికులు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 17 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో పలు గ్రామాల పంచాయతీలో స్వచ్ఛ సంకల్పంలో భాగంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు చొరవతో ప్రతి వీధిలో గల చెత్తను వివిధ గ్రామాల నుండి పరిశుద్ధ కార్మికులను తీసుకొని వచ్చి శుభ్రం చేసి చెత్త నుండి సంపద కేంద్రాన్ని తరలించడం జరిగింది . నాతవరం గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి లాలం శేషు ఉదయం 5 గంటల నుండి నాతవరం పంచాయతీలో గల 14 వార్డుల్లో సుమారు 50 మంది పారిశుద్ధ కార్మికులతో 14 వార్డుల్లో గల చెత్తను పూడ్చి తరలించడం జరిగింది అనంతరం ప్రతి వీధిలో గల డ్రైనేజీలో గల మురుకు కాలువలను శుభ్రం చేసి అందులో దోమల నివారణకు బీసింగ్ చెల్లి పురవీధులలో బీచింగు చల్లి స్వచ్ఛమైన రోడ్లు డ్రైనేజీలుగా తయారుచేసిన సచివాలయ సిబ్బంది వైద్య సిబ్బంది పూర్తిస్థాయిలో పనిచేసే స్వచ్ఛ సంకల్పంలో భాగంగా తయారు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాయకరావుపేట తదితర గ్రామాల నుంచి వచ్చిన పారిశుద్ధ కార్మికులు వీఆర్వో బాబు వివిధ గ్రామాల నుంచి వచ్చిన పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తహశీల్దార్ గా రాజ్ కుమార్ ,ఎంపిడిఓ గా డేవిడ్ రాజు బాధ్యతలు స్వీకరణ.



**జి.మాడుగుల, జూలై 17 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల తహశీల్దార్ గా గిడ్డి రాజ్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ డిప్యూటీ తహశీల్దార్ గా పని చేసిన రాజ్ కుమార్ పూర్తి స్థాయి తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టారు.రెవెన్యూ పరమైన సమస్యలు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూస్తానని ఆయన అన్నారు.

**ఎంపిడిఓ గా డేవిడ్ రాజు బాధ్యతలు స్వీకరణ.**

జి మాడుగుల మండల పరిషత్ అభివృద్ధి అధికారి గా ఎస్. డేవిడ్ రాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు జి.మాడుగుల ఎంపిడిఓ గా పనిచేసిన తేజ్ రతన్ పాడేరు ఎంపీడీవో గా బదిలీ కావడంతో ఆ స్థానంలో ఇంచార్జి ఎంపిడిఓగా వచ్చిన డేవిడ్ రాజు గురువారం పూర్తిస్థాయి బాధ్యతలను స్వీకరించారు. మండలంలో ఉన్న ఎంపీపీ ఆదేశాల మేరకు అన్ని పంచాయతీల సర్పంచ్, కార్యదర్శి ల ద్వారా సమస్యలు తెలుసుకుని మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తానని ఆయన అన్నారు.

## ఏ ఎస్సై గా పదోన్నతి



**జి.మాడుగుల, జూలై 17 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న కె నాగేశ్వరావు కు అక్కడే ఏ ఎస్సై గా పదోన్నతి పొందారు. హెడ్ కానిస్టేబుల్ గా పనిచేసిన చోటే పదోన్నతి పొందటం ఆనందంగా ఉందని, ఇది ఇంకా మరింత బాధ్యతలు అప్పగించినట్టేనని ఆయన అన్నారు. ప్రజల, ఉన్నతాధికారుల సహకారంతో ముందుకు వెళ్తానని తెలిపారు.

## తిమ్మరాజు చెరువు నుండి 25 క్యూసెక్కుల నీటిని రైతులకు విడుదల చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ



**ప్రత్తిపాడు జూలై 17 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరం మండలం సి రాయవరం గ్రామంలో గల తిమ్మరాజు చెరువు నుండి ఆయకట్టు రైతులకు సాగు నీటిని స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, చేతుల మీదుగా విడుదల చేశారు. కూటమి నేతలు సమక్షంలో గంగమ్మకు పూజలు చేశారు సాగు నీటి సంఘం అధ్యక్షులు రైతులసమక్షంలో 25 క్యూసెక్కుల నీటిని ఆయకట్టు రైతులకు సాగు నీరు విడుదలకు శ్రీకారం చుట్టారు సుమారు 6వేలు ఎకరాలకు సాగు భూమి ఈ తిమ్మరాజు చెరువు ద్వారా రైతులకు నీరదనుందని ఎమ్మెల్యే సత్యప్రభ అన్నారు ఇప్పటికే సాగినీటి కాలంలో కూడికతీతల మరమ్మతులు చేపట్టడం జరిగిందని.ప్రతి ఎకరాకు నీరు అందించే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని సత్యప్రభ తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నేత మేడిశెట్టి బాబి, నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య మాజీ జడ్పిటిసి జ్యోతుల పెదబాబు బొదిరెడ్డి గోపి మూది నారాయణస్వామి నీటి సంఘం అధ్యక్షులు సామంతుల కృష్ణ కిషోర్ పెంటకోట మోహన్ చిక్కాల లక్ష్మణరావు బ్యాంకు రాజు పెంటకోట శ్రీధర్ దనేకుల భద్రరావు కోణాల వెంకటరమణ ఎండగుడి నాగబాబు, పలివెల శ్రీనివాస్ పలివేల వెంకటేశ్వరరావు, జిగటాపు సూరిబాబు, అలక రాజు వైభోగుల సుబ్బారావు, వాగు రాజేష్ సూతి బాబులు సందువోలు రాజా పలువురు కూటమి నేతలు ఆయకట్టు రైతులు హాజరయ్యారు

## మండ సర్పంచ్ ను పరామర్శించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



**పార్వతీపురం మన్యం జిల్లా ప్రతినిధి జూలై 17 (అఖండ భూమి న్యూస్):** దత్తి మహేశ్వరరావు గుమ్మలక్ష్మీపురం మండలం, దిగువమండ గ్రామ సర్పంచ్ హైమావతి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో కాలు వాపు వలన బాధపడుతున్న విషయం తెలుసుకుని గురువారం నాడు ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి హైమావతి స్వగృహానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకోవాలని మరల పార్టీ కార్యక్రమాల్లో ఎప్పటిలాగే చురుగ్గా పాల్గొనాలని ఆమె ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.

## సమస్యలపై ప్రశ్నించి, విజయం

# సాధించిన ముఖ్యమంత్రి, ఎంపీలు



**ఆలేరు జూలై 17 (అఖండ భూమి న్యూస్):** దాదాపు గత పది సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఘట్కేసర్ నుండి యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిఎస్ సర్వీస్ను పార్లమెంటులో ప్రశ్నించి, పోరాడి ప్రభుత్వం నుండి 412 కోట్ల రూపాయలను భరించే విధంగా ఒప్పించి, 2025 26 ఆర్థిక సంవత్సరానికి 100 కోట్ల రూపాయలను మంజూరు చేపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలకు గురువారం నాడు జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ కార్నర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే శక్తి ఉంటే ఎంతటి పనినైన సాధించవచ్చునని సంఘటనకు ఈ సంఘటన ఉదాహరణ అని అన్నారు

## బడి చదువులు చదవాలంటే పిల్లలు నడవాల్సిందేనా

కొండు బానే ష్.

సిపిఐ జిల్లా సమితి సభ్యులు.



**బెల్లంపల్లి జూలై 17 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం బలాన్ పూర్ గ్రామంలో సుమారు 100 మంది జనాభా వరకు నివాసం ఉంటున్నారు.ఆ గ్రామంలో పాఠశాల లేకపోవడంతో పిల్లలు చదువులకు అష్ట కష్టాలు పడుతున్నారనీ ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సమితి సభ్యుడు కొండూ బానేష్ మాట్లాడుతూ...బలాన్ పూర్ గ్రామం నుండి పాఠశాలకు పోవాలంటే సుమారుగా మూడు కిలోమీటర్ల కాలినడకన రేచీని గ్రామానికి వెళ్లి కొందరు విద్య అభ్యసించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.కొంతమంది విద్యార్థులు బంధువుల ఇంటి నుండి పాఠశాలకు వెళ్లగా,మరికొందరు గురుకులాలలో చేరి చదువుకుంటున్నా రన్నారు.కొంతమంది విద్యార్థులు ఇంటి వద్దనే ఉంటున్నారు.ఒక్కరికే బడి అని ఎన్నో కథనాల్లో వింటున్నాము ఇక్కడ 20 మంది విద్యార్థులు ఉన్న పాఠశాల లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇంటి నుంచి పసి మొగ్గలు బడికి వెళ్ళింది మొదలు తిరిగి ఇంటికి చేరే వరకు వారి వారి తల్లిదండ్రులకు ఆందోళన తప్పడం లేదన్నారు.ఈ సమస్యను అధికారులు అలాగే ప్రజాప్రతినిధులు త్వరగా స్పందించి బలాన్ పూర్ గ్రామంలో పాఠశాలను ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు...

# వార్డు అధికారుల కార్యాలయాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్







**ఆలేరు జూలై 17 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట, ఆలేరు పట్టణంలోని వార్డు అధికారుల కార్యాలయాలను గురువారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ నేలికంటి సత్యంతో కలిసి ప్రారంభించారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని మొదటి వార్డు అధికారి కార్యాలయం, ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని (బహదూర్ పేట) ఆరవ వార్డు అధికారుల కార్యాలయాలను వేరువేరుగా ప్రారంభించారు. వార్డు అధికారి కార్యాలయం వేదికగా మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో వార్డు కార్యాలయలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతి మున్సిపాలిటీ వార్డులను అభివృద్ధి వైపు తీసుకెళ్తూ, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని ఈ వేదికగా ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు. వార్డుల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి సబ్బులు, నూనె, దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రాజ్ వెంకటేశ్వరరాజు, పట్టణ అధ్యక్షులు ఎంఎ ఎజాజ్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు మంగ సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు మందారపు బిక్షపతి గౌడ్, మాజీ సర్పంచ్ కుళ్ళ నరసింహులు, సీస కృష్ణ, తదితరులు పాల్గొన్నారు....

## అఖిలపక్షం ఆధ్వర్యంలో వర్షాల కోసం పూజలు







**ఆలేరు జూలై 17 (అఖండ భూమి న్యూస్):** ప్రస్తుత వర్షాకాలం సీజన్ 2 మాసాలు పూర్తయిన వర్షాలు కురువకపోవడంతో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కోలనుపాక గ్రామంలోని ప్రాచీన సోమేశ్వర స్వామి ఆలయంలో గ్రామపక్ష కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఇంటి నుండి ఒక బిందె నీళ్లు తీసుకువచ్చి, ఆలయంలోని కోటొక్క లింగాలను పూజించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ గంధమల అశోక్, తాజా మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టం విజయేందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మామిడాల ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిడాల నరసింహులు, ప్రముఖ పాత్రికేయులు మధుసూదన్ రెడ్డి, గ్రామ పుర ప్రముఖులు, అఖిలపక్ష కమిటీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...

## శ్రీశైలం మండలంసున్నిపెంట తహసిల్దారు కార్యాలయంలో,స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న ఇంటింటి ఓటరు సర్వేపై గురువారం బి.ఎల్.ఓ.లు శిక్షణ ఇచ్చారు




**(శ్రీశైలం ప్రాజెక్ట్ జూలై 17 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం నియోజకవర్గం శ్రీశైలం మండల తహసిల్దార్ కార్యాలయంలో అసిస్టెంట్ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ మాట్లాడుతూ.. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పారదర్శకమైన ఓటరు జాబితా తయారీలో భాగంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్య క్రమం ద్వారా బి.ఎల్.ఓ లు ఇంటింటికి వెళ్లి ఓటర్లను విచారించాల్సి ఉంటుం దన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఓటరు నుంచి డిక్లరేషన్ పొందాలని సూచించారు. అనంతరం శిక్షణకు హాజరైన బి.ఎల్.ఓ లు ధృవీకరణ పత్రా లను పంపిణీ చేశారు. సమావేశంలో ఆత్మకూరు తహసీల్దార్ కె.వి శ్రీనివాసులు,యుగంధర్ రెడ్డి ,విజయ్ కుమార్ ,ఎలక్షన్, విభాగం సాయిరాం ,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# హైదరాబాద్-యాదగిరిగుట్ట ఎం ఎం టీ ఎస్ ట్రైన్.. రూ.20 టికెట్తో గంటలో చేరుకోవచ్చు..!

**శేరిలింగంపల్లి జూలై 17 (అఖండ భూమి న్యూస్):** ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న యాదాద్రి భక్తులకు శుభవార్త అని చెప్పొచ్చు. హైదరాబాద్ నుంచి ప్రధానంగా యాదగిరిగుట్ట వెళ్లడానికి కేవలం బస్సు మార్గమే అందుబాటులో. లేకపోతే సొంత వాహనాల్లో చేరుకోవచ్చు. అయితే ఎంఎంటీఎస్ అందుబాటులోకి తీసుకొని రావాలని ఎన్నో రోజులుగా ప్రయత్నాలు మొదలయ్యాయి. ప్రతిరోజు వేల మంది భక్తులు యాదగిరిగుట్టకు ప్రయాణం చేస్తూ ఉంటారు. అయితే రోడ్డు మార్గంలోనే ఎక్కువ మొత్తం యాదగిరిగుట్టకు వెళుతూ ఉంటారు. ఆ సుదీర్ఘ సమయం పాటు కాస్త ఇబ్బందులతో ప్రయాణం చేయాల్సి వస్తుంది. దీనికి ఎక్కువ సమయం కేటాయించి వెళ్లాల్సి వస్తుంది. రైలు అందుబాటులోకి తేవాలని ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్నారు. అయితే దీని లక్ష్యంగా భక్తులకు మెరుగైన సేవలు అందించడానికి ఘట్ కేసర్ నుంచి ఎంఎంటీఎస్ సేవలు యాదగిరి గుట్టకు నడిపేందుకు సౌత్ సెంట్రల్ రైల్వే ఇప్పటికే సిద్ధమైన సంగతి తెలిసిందే. సాధారణంగా ఘట్కేసర్ నుంచి యాదగిరిగుట్టకు వెళ్లాలంటే గంటకి ఎక్కువ సమయం పడుతుంది. ఇక దారిలో స్వర్ణ గిరి కూడా ఏర్పాటు చేయడంతో ఎక్కువ మంది భక్తులు ఈ క్షేత్రానికి కూడా వెళ్తున్నారు. ఇక నేరుగా ఎంఎంటీఎస్ లో వెళ్తే ఈ ప్రయాణం మరింత సులభతరం అవుతుంది. అతి తక్కువ సమయంలోనే




భక్తులు యాదగిరిగుట్టకు చేరుకోవచ్చు. ప్రతిరోజు వేలమంది భక్తులు యాదగిరిగుట్టకు వెళ్తారు. హైదరాబాద్ దాటిన తర్వాత గంటకు పైగా సొంత వాహనాల్లో వెళ్తే సమయం పడుతుంది. ప్రైవేట్ వెహికల్స్ వెళ్లాలంటే కూడా ఎక్కువ మొత్తంలో చార్జీలు వసూలు చేస్తారు. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు సౌత్ సెంట్రల్ ప్రధానంగా ఘట్ కేసర్ నుంచి భువనగిరికి రూ 412 కోట్లతో ఎంఎంటీఎస్ మూడో లైన్ పనులకు గ్రీన్ సిగ్నల్ వచ్చేసింది. ఘట్ కేసర్ నుంచి రాయగిరి వరకు 33 కిలోమీటర్ల రైల్వే ట్రాక్ పనులు కూడా పూర్త పూర్తయ్యాయి. మూడో దశ పనులు కూడా నిధులు విడుదలవడంతో యాదగిరిగుట్టతో వెళ్లే భక్తుల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా భూసేకరణ, నిధుల కేటాయింపులో కాస్త జాప్యం జరుగుతోంది. కొన్ని ప్రాంతాల్లో ప్రైవేట్ భూమి కూడా తీసుకునే అవకాశం ఉంది వంగపల్లి వరకు 39 కిలోమీటర్ల మేర నాలుగో లైన్ నిర్మాణానికి ప్రైవేట్ స్థలాలను రైల్వే అధికారులు సేకరించడానికి సిద్ధమవుతున్నారు. మొదటగా ఈ పనులు ప్రారంభించినప్పుడు రూ.330 కోట్లతో ప్రతిపాదించారు. అయితే నిధుల కేటాయింపులో జాప్యం అవ్వడంతో దీని వ్యయం రూ. 464 కోట్లకు చేరింది. అయితే రానున్న రెండేళ్లలోపే ఈ పనులు చేరుకునే అవకాశం ఉందని రైల్వే అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్ లో ఎంఎంటీఎస్ రైలు ఎంతో ప్రత్యేక ప్రాముఖ్యత సంతరించుకుంది. కేవలం తక్కువ ధరలోనే హైదరాబాద్లోని పలు ప్రాంతాలకు ఇప్పటికీ సేవలను అందిస్తున్నాయి. ఇక యాదాద్రి కి కూడా వెళ్లాలంటే కేవలం రూ. 20 టికెట్ సుమారు గంటలోపే యాదాద్రి చేరుకునే అవకాశం ఉంది. దీంతో ఎక్కువ మొత్తం మంది ఎంఎంటీఎస్ రైలు ఉపయోగించే అవకాశం ఉంది. ఇది భక్తులకు మరింత సులభ మార్గం అంతేకాదు సమయం కూడా తక్కువ.

# సైబరాబాద్ పోలీసులు అత్యవసర సంసిద్ధతను బలోపేతం చేయడానికి ఫైర్ మాక్ డ్రిల్ అవగాహన







**రంగారెడ్డి జూలై 17 (అఖండ భూమి న్యూస్):** ( కే.బి.రాజు తెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక విభాగం సహకారంతో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వద్ద గురువారం సమగ్ర ఫైర్ మాక్ డ్రిల్ అవగాహన సైబరాబాద్ పోలీస్ సిబ్బంది అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, అత్యవసర ప్రతిస్పందన, వ్యవస్థలను మెరుగుపరచడానికి, ఇంటర్-డిపార్ట్మెంటల్ సమన్వయాన్ని మెరుగుపరచడానికి అగ్ని సంఘటనలు వంటి విపత్తు పరిస్థితులలో ప్రజల భద్రతను నిర్ధారించడానికి ఈ వ్యాయామం విభాగం కొనసాగుతున్న సూచనలను అందించారు, మాధపూర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ అంజనేయులు డోడ్లా వివిధ అగ్ని భద్రతా సాధనాల వాడకంపై ప్రత్యక్ష ప్రదర్శనను నిర్వహించారు, తగిన ప్రతిస్పందన పద్ధతులతో పాటు వివిధ రకాల అగ్ని అత్యవసర పరిస్థితులను వివరించారు. అత్యవసర పరిస్థితులలో ఎలా వ్యవహరించాలో ప్రశాంతంగా ఉండిపోయే ప్రాముఖ్యతను నియమించబడిన మార్గాలను ఎలా సురక్షితంగా ఖాళీ చేయాలో కూడా ఆయన వివరించారు.పోలీసు కమిషనర్ అవినాష్ మొహంతి, ఐపిఎస్ పోలీసు జాయింట్ కమిషనర్ డాక్టర్ జారావు భూపల్, ఐపిఎస్, సకాలంలో జాగ్రత్తలు వ్యక్తిగత భద్రతా అవగాహన అవసరం నొక్కి చెప్పబడింది. ఫైర్ అలారం యొక్క శబ్దంతో డ్రిల్ ప్రారంభమైంది, సైబరాబాద్ సిపి కార్యాలయ సిబ్బంది యొక్క తక్షణ క్రమబద్ధమైన తరలింపును ప్రేరేపించింది.శిక్షణ పొందిన ఫైర్ మార్షల్స్ సిబ్బందికి నేషనల్ ఫ్లాగ్ పోస్ట్ సమీపంలో నియమించబడిన అసెంబ్లీ పాయింట్కు మార్గనిర్దేశం చేశారు. ట్రాఫిక్ పోలీసులు, సైబర్ క్రైమ్, షీ జట్లు, స్పెషల్ బ్రాంచ్, ఎకనామిక్ నేరాలు వింగ్, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్,కార్ హెడ్ క్వార్టర్స్ వంటి వివిధ రెక్కల జట్లు డ్రిల్లో చురుకుగా పాల్గొన్నాయి. ఫైర్ అలారం సిస్టమ్స్, లిఫ్ట్ సర్క్యూట్ బ్రేకర్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ప్రామాణిక ఆపరేటింగ్ విధానాల ప్రకారం చేయబడ్డాయి, తరువాత అత్యవసర బృందాలు నిర్వహించిన అనుకరణ రెస్క్యూ కార్యకలాపాలు అనుకరించడానికి ఫైర్ టెండర్లు, వైద్య బృందాలు, భద్రతా సిబ్బంది, బ్రోంటో స్కైలిఫ్ట్ వాహనాన్ని అమలు చేయడం ద్వారా తెలంగాణ అగ్నిమాపక సేవల విభాగం ఈ వ్యాయామంలో కీలక పాత్ర పోషించింది. ఫైర్ ఎమర్జెన్సీల సమయంలో ఎగువ అంతస్తుల నుండి వ్యక్తులను ఖాళీ చేయడానికి బ్రోంటో స్కైలిఫ్ట్ అధునాతన సామర్థ్యాలను ప్రదర్శించింది. మాక్ డ్రిల్ తరలింపు విధానాలు, అత్యవసర నిష్క్రమణలు అగ్ని భద్రతా పరికరాల సరైన వినియోగానికి సంబంధించి సిబ్బందిలో అవగాహన యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది. వ్యాయామం తరువాత,పనితీరును అంచనా వేయడానికి, మెరుగుదల కోసం ప్రాంతాలను గుర్తించడానికి సంసిద్ధతను బలోపేతం చేయడానికి చర్య పాయింట్లను సిఫార్సు చేయడానికి సమీక్ష సమావేశం జరిగింది. ఇటువంటి కసరత్తులు విభాగాల మధ్య సమన్వయాన్ని పెంచడమే కాక, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా సురక్షితంగా ఎలా స్పందించాలనే పద్ధతులను సిబ్బందికి సాధారణ ప్రజలకు అవగాహన కల్పించారు. సైబరాబాద్ పోలీసులు క్రియాశీల ప్రణాళిక, అంతర్-ఏజెన్సీ సహకారం, క్రమమైన శిక్షణ సంక్షోభ పరిస్థితులలో ఖచ్చితమైన నిజ-సమయ నవీకరణలను అందించడానికి సోషల్ మీడియా ప్లాట్ఫారమ్లను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా ప్రాణాలను ఆస్తిని రక్షించడానికి వారి నిబద్ధతను పునరుద్ఘాటించారు. డ్రిల్ సమయంలో హాజరైన సీనియర్ అధికారులలో డిసిపి క్రైమ్స్ ఎ.ముతియం రెడ్డి, డిసిపి రోడ్ సేఫ్టీ ఎల్.సి. నాయక్, డిసిపి స్పెషల్ బ్రాంచ్ సాయి, డిసిపి ఉమెన్, చైల్డ్ సేఫ్టీ వింగ్ శ్రీజనా కర్నం, ఎడిసిపి అడ్మినిస్ట్రేషన్ రవిచందన్ రెడ్డి,తెలంగాణ అగ్నిమాపక సేవలకు చెందిన అధికారులు ఎస్ఎఫ్ఓ అంజనేయులు డోడ్లా మాదాపూర్ ఎస్ఎఫ్ఓ ప్రశంత్ బిఎస్ఎల్ మాదాపూర్ తో సహఫైర్ స్టేషన్ సైబరాబాద్ సిపిఓ మంత్రి సిబ్బంది పాల్గొని పోలీసులు నిర్వహించిన అవగాహన సదస్సును విజయవంతం చేశారు

## కేటీఆర్, కవితలపై సిఐడి కి ఫిర్యాదు చేసిన తెలంగాణ క్రికెట్ అసోసియేషన్



**ఆలేరు జూలై 17 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లో జరిగిన అక్రమాల కు పాల్పడిన అక్రమార్కుల వెనుక కేటీఆర్, కవితల హస్తం ఉందని ఆరోపిస్తూ సిఐడి అడిషనల్ డీజీ చార్ సిన్హాను కలిసి తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఫిర్యాదు చేసింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఎన్నికల్లోకి హఠాత్తుగా జగన్మోహన్ రావు రావడం వెనుక కవిత, కేటీఆర్ లహస్తం ఉందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆరోపించింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షునిగా జగన్మోహన్ రావు గెలవగానే తన విజయాన్ని కేటీఆర్, కవిత, హరీష్ రావులకు అంకితం అని చెప్పారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేటీఆర్, కవితతో పాటు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లో ఉన్న మరికొందరు అక్రమార్కులపై కూడా దర్యాప్తు చేయాలని సిఐడి ని కోరినట్లు చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితపై సిఐడి కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మరికొంతమంది అక్రమార్కులు ఉన్నారని, వారిపై కూడా సమగ్రమైన దర్యాప్తు చేయాలని కోరారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లో భాగస్వామ్యం ఉన్న జాన్ మనోజ్, విజయానంద్ పురుషోత్తం అగర్వాల్, సురేందర్ అగర్వాల్, వంక ప్రతాప్ అగర్వాల్, కేటీఆర్ బావమరిది రాజు పాకాలపై సమగ్రమైన విచారణ జరిపి, నిజా నిజాలు బయటి ప్రపంచానికి తెలిసేలా చేయాలని కోరారు. రాజ్ పాకాల కు చెందిన ఈవెంట్స్ నౌ అనే యాప్ గతంలో ఐపీఎల్ టికెట్ల అమ్మకాలను జరిపిందని గుర్తు చేశారు. బుక్ మై షో లాంటి టాప్ యాప్స్ పక్కనపెట్టి ఈవెంట్స్ కావాలనే ఐపీఎల్ టికెట్ల అమ్మకం కాంట్రాక్టు ఇచ్చారని ఆరోపించారు. కేవలం జగన్మోహన్రావు అధ్యక్షునిగా ఉన్న సమయంలోనే కాకుండా గత పదివేలుగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లో జరిగిన అక్రమాలకు కేటీఆర్, కవితలే కారణమని అన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్లో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి నిందితులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ, కార్యదర్శి గురువారెడ్డిలు సిఐడి అధికారులను కోరారు....

# పౌర సరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాలపై ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సమీక్ష సమావేశం..!

సమీక్ష సమావేశానికి హాజరైన డి ఎస్ ఓ,

నియోజకవర్గంలోని 8 మండలాల తహసిల్దార్లు,

డిప్యూటీ తహసిల్దార్లు మండల నాయకులు..!

వికలాంగులు, వృద్ధులకు, ఇంటి వద్దకే రేషన్

సరపరా పగడ్బందీగా నిర్వహించండి..!

ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్..!



**వింజమూరు జూలై 17 (అఖండ భూమి న్యూస్):** వింజమూరు లోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయం నందు గురువారం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అధ్యక్షతన డి ఎస్ ఓ, ఎన్ విజయ కుమార్ తో కలిసి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల తహసిల్దార్లు, మరియు డిప్యూటీ తహసిల్దార్లు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా పౌర సరఫరాలు వినియోగదారులు వ్యవహారాలపై ఎమ్మెల్యే మాట్లాడారు. సివిల్ సప్లై ద్వారా డీలర్లకు అందిన బియ్యాన్ని సక్రమంగా లబ్ధిదారులకు అందేలాగా చూడాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం అమలుపరుస్తున్న విధానాన్ని అందుపుచ్చుకోవాలన్నారు. వృద్ధులు వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ అందించాలని తెలిపారు. గత ప్రభుత్వం విధానాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారని అలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని తెలిపారు. ఒకే డీలర్ వద్ద ఎక్కువ రేషన్ కార్డులు ఉంటే వాటిని వేరు చేసి మరొక డీలర్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. రెండు మూడు కాలనీలకు కలిపి ఒక రేషన్ డీలర్ ఉంటే వాటిని కూడా వేరు చేయాలని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వంలో ఉన్న రేషన్ డీలర్లను వైసీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే తొలగించారని, ఇప్పుడు వారినే కొనసాగిస్తున్నామని, అయినప్పటికీ వారిలో మార్పు రాలేదన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమీక్షలో పాల్గొన్న నాయకులు వారి మండలాల్లో జరుగుతున్న ఇబ్బందులు, గురించి వివరించారు. ఇబ్బందులు తొలగేలాగా చూస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఓ అంకయ్య, డి ఎం అర్జున్ రావు, రెవిన్యూ సిబ్బంది. ఎనిమిది మండలాల మండల కన్వీనర్లు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన ఐసిడిఎస్ సూపర్వైజర్,

**సీతారాంపురం జూలై 17 (అఖండ భూమి న్యూస్):** సీతారామపుం మండలంలోని అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన ఐసిడిఎస్ సూపర్వైజర్,,,,, అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లల్లో పోషక లోపాలను గుర్తించి వారికి తగిన మోతాదులో ఆహారం అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ షేక్ షాను అన్నారు, ఆమె గురువారం మండలంలోని పొలం గారి పల్లి, బ సి నేనిపల్లి, ఏసీ నగర్, అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేశారు, పిల్లల్లో పోషక లోపాలను గుర్తించేందుకు పిల్లల ఎత్తు, బరువులను సక్రమంగా నమోదు చేయాలన్నారు, మెనూ ప్రకారం గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలన్నారు, అలాగే సిబ్బంది సమయపాలన పాటించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వస్తే చర్యలు తప్పవని అన్నారు, కిశోర వికాసం ద్వారా బాలికల్లో అవగాహన కల్పించి బాల్య వివాహాలను నిర్మూలించాలన్నారు, అంగన్వాడి కేంద్రాలకు వచ్చే కోడిగుడ్లు బయట విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆమె తెలిపారు, అనంతరం ముఖ ఆధారిత రేషన్, పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు అంగన్వాడి



కార్యకర్తలు సులోచన, సంపూర్ణ, హుస్సేన్ బి తదితరులు పాల్గొన్నారు, అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లల్లో పోషక లోపాలను గుర్తించి వారికి తగిన మోతాదులో ఆహారం అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ షేక్ షాను అన్నారు, ఆమె గురువారం మండలంలోని పొలం గారి పల్లి, బ సి నేనిపల్లి, ఏసీ నగర్, అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేశారు, పిల్లల్లో పోషక లోపాలను గుర్తించేందుకు పిల్లల ఎత్తు, బరువులను సక్రమంగా నమోదు చేయాలన్నారు, మెనూ ప్రకారం గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలన్నారు, అలాగే సిబ్బంది సమయపాలన పాటించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వస్తే చర్యలు తప్పవని అన్నారు, కిశోర వికాసం ద్వారా బాలికల్లో అవగాహన కల్పించి బాల్య వివాహాలను నిర్మూలించాలన్నారు, అంగన్వాడి కేంద్రాలకు వచ్చే కోడిగుడ్లు బయట విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆమె తెలిపారు, అనంతరం ముఖ ఆధారిత రేషన్, పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు అంగన్వాడి కార్యకర్తలు సులోచన, సంపూర్ణ, హుస్సేన్ బి తదితరులు పాల్గొన్నారు,

## చైతన్య నగర్ లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం

టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం జూలై 17 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని చైతన్య నగర్ 24వ బూత్ పరిధిలో గురువారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో ప్రజల అభ్యున్నతికి దోహదపడే విధంగా సాగనున్న మంచి పాలనకు ఇది మొదటి అడుగు అని అన్నారు.ప్రజల అవసరాలు, సమస్యలు, అభివృద్ధి అవసరాలపై టీడీపీకి పూర్తిగా అవగాహన ఉంది. ప్రతి ఒక్కరికీ సంక్షేమం చేకూరేలా, పారదర్శక పరిపాలన అందించే లక్ష్యంతో పార్టీ కృషి చేస్తోంది అని తెలిపారు. జరిగిన ఎన్నికల్లో ప్రజలు తమ ఆశయాలను టీడీపీపై పెట్టిన నమ్మకంగా మార్చారని ఆయన పేర్కొన్నారు.ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడం, వారిని పాలనలో భాగస్వాములుగా చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు,టీడీపీ కూటమి నాయకులు కంచర్ల సత్యనారాయణ గౌడ్ ,చెవుల అంజయ్య,మస్తాన్ వలి, వేగినాటి శ్రీనివాస్, చిట్యాల వెంగళరెడ్డి, కొత్తమాసు సుబ్రమణ్యం, తోట మహేష్ నాయుడు,పాలడుగు వెంకట కోటయ్య, కంచర్ల వెంకటేశ్వర్లు గౌడ్, కందుల నారాయణ రెడ్డి, జనసేన నాయకులు ఆకుల రమేష్, ఖలీల్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గర్నపూడి వినయ్ మాదిగ, ఓర్స్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

**యర్రగొండపాలెం జూలై 17 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని రైతు సేవా కేంద్రం- 3లో యర్రగొండపాలెం, పుల్లల చెరువు మండలాల రైతు సేవా కేంద్రాల సిబ్బందికి ప్రకృతి వ్యవసాయంపై గురువారం శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ముందుగా రైతు సేవా కేంద్ర సిబ్బందికి ప్రకృతి వ్యవసాయం పట్ల పరీక్ష నిర్వహించారు. ఆ తర్వాత శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏడీఏ ఈ వెంకట



రమణ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో ప్రాముఖ్యమైనది పిఎండిఎస్ వేయడం వలన భూమి అనేది ఎన్నో పోషకాలతో సారవంతమై ఒక మొక్క ఉదాహరణకు ఒక 100 రకాల పోషకాలను ఒక మొక్క అనేది 40 శాతం కాండం తీసుకుంటుందని చెప్పారు. 30 శాతం వేర్లు తీసుకుంటాయి. మిగిలిన 30 శాతం అనేది వేర్ల ద్వారా భూమిలోకి పోషకాలను విసర్జిస్తాయని తెలిపారు. . ప్రధాన పంట చుట్టూ వేసేటువంటి బోర్డర్ క్రాప్స్ గురించి, ఎర్ర పంటల గురించి వివరించారు. పిఎండిఎస్ వేయడం వలన భూమిలో సారువంతం పెరిగి ఎరువులు. పురుగుల మందులు వాడకం తగ్గుతుందన్నారు. పంటలో మిత్ర పురుగులు పెరిగి శత్రువు పురుగుల శాతం తగ్గుతుందన్నారు. వీటివల్ల పంటకి మంచి లాభాలు వస్తాయని చెప్పారు. సార్వత్రిక సూత్రాలలో ఉన్న 365 రోజులు పంటలు వేస్తూ పంట వై విధ్యత ప్రతి సూత్రం గురించి వివరించారు. అంతర పంటలు వేసే విధానం గురించి తెలిపారు. ప్రకృతి వ్యవసాయాన్ని మహిళా సంఘాల ద్వారా ముందుకు తీసుకెళ్లాలన్నారు. రైతు చక్రపాణి తన పొలంలో వేసిన ఏటీఎం కూరగాయల మోడల్ గురించి. ఏ గ్రేడ్ మోడల్ గురించి తన అనుభవాలను వివరించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం ఏవో కె నీరజ,పుల్లలచెరువు ఏవో వి గోపికిష్ణ, ఏఈవోలు బ్రహ్మయ్య, మద్దయ్యమ తదితరులు పాల్గొన్నారు.

## సార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యా అభ్యుదయ ర్యాలీ




**పుల్లలచెరువు జూలై 17 (అఖండ భూమి న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో విద్య పట్ల అవగాహన పెంచి పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలనే ఉద్దేశంతో సార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి" అనే నినాదంతో స్కూల్ ఎన్రోల్మెంట్ ప్రోగ్రామ్ ను గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమం పుల్లల చెరువు మండలంలోని ఉమ్మడివరం గ్రామం లోని యుపి స్కూల్ , నాయుడుపాలెం ఎంపిపి స్కూల్లలో జరిగాయి. ఉమ్మడివరం స్కూల్లో నాగరాణి, నాయుడుపాలెం స్కూల్లో కె లక్ష్మి అధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.విద్యలోనే భవిష్యత్ అని ర్యాలీ ద్వారా విద్యా సందేశం ఇచ్చారు.ఈ సందర్భంగా విద్య ప్రాముఖ్యతను వివరిస్తూ పిల్లలకు ఉచిత ప్రభుత్వ విద్య అందుబాటులో ఉంది, పిల్లలు బడికి %-% పెద్దలు పనికి బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి అందరూ చదవాలి అందరూ ఎదగాలి వంటి నినాదాలు పెట్టిన ప్లకార్డులతో విద్యార్థులు గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. గ్రామస్తులను విద్య పట్ల స్ఫూర్తివంతంగా చైతన్య పరచే విధంగా ర్యాలీ కొనసాగింది.పిల్లలను పనికి తీసుకెళ్లడం వల్ల వారి భవిష్యత్తు నష్టపోతుందని, వారిని విద్యాభ్యాసానికి దూరం చేయకూడదని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న పలు వసతులు %-% ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత భోజనం, డ్రెస్‌లు, స్కాలర్‌షిప్‌లు తదితరాలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, బాలప్రకాశం ప్రాజెక్ట్ ఎం అండ్ ఈ ఆఫీసర్ డేవిడ్ జోషీ,సిబ్బంది ధర్మనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వలన యువకుడు ప్రాణం బలి....

**ఎలమంచిలి మండలం జూలై 17 (అఖండ భూమి న్యూస్):** మండలంలో , ఏటికొప్పాక గ్రామ శివారు న పోలవరం కాలువ పనులు ను చేస్తున్న కె సి ఎల్ కంపెనీ లో పనిచేయుట కోసం 3 నెలలు క్రితం పొట్ట చేతి పట్టుకుని కూలిపని వచ్చిన రాజేష్ ప్రాణం కోల్పోయాడు పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు యువకుడు వెస్ట్ బెంగాల్ నుండి వచ్చినట్లు తెలిపారు రాజేష్ హిమారం %ూ/శీ% దిలీప్ హీమరం వయస్సు 20 సంవత్సరాలు ఉండవచ్చని ఈ రాజేష్ హి మరం 16.07.2025 న రాత్రి డ్యూటీ అయిపోయిన తరువాత సుమారు రాత్రి 10.45 గంటల సమయం వారికి ఇచ్చిన నివాస స్థలంలో లో , ముందు కుర్చీలో కూర్చొని ఉండగా కేటాయించబడిన షేడ్ యొక్క ముందర భాగం లో వుండగా, అదే సమయం లో పని పూర్తి



చేసుకొని పార్కింగ్ చెయ్యడానికి వస్తున్న కె సి ఎల్ కంపెనీ కె చెందిన %ూా 31 ు+% 9190 అను నెంబర్ గల మిల్లర్ లారీ డ్రైవర్ స్పీడ్ గా, వాహనాన్ని నిర్లక్ష్యంగా నడిపి కుర్చీ లో కూర్చున్న రాజేష్ హిమరం ని గుద్దడం వలన అతనికి నడుము భాగం లో బలమైన గాయం అవ్వగా.. కంపెనీ వెహికల్ లో ఎలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రి తీసుకొని వెళ్లగా, అప్పటికే చనిపోయినట్లు డ్యూటీ డాక్టర్ తెలియపర్చరు.అతనిని పనిలోకి వెస్ట్ బెంగాల్ నుండి తీసుకొని వచ్చిన తుషార్ బిశ్వాస్ ఈ రోజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ ఉపేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎలమంచిలి పోలీసులు పేర్కొన్నారు

## ఆలమూరు శాఖా గ్రంధాలయానికి టేబుల్స్, కుర్చీల అందజేత



**ఆలమూరు, జూలై 17 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు శాఖ గ్రంథాలయానికి దివంగత గొడవర్తి సత్యానందం (బండబ్బు) జ్ఞాపకార్థం ఆయన కుమారుడు గొడవర్తి వెంకట నారాయణ రూ.12వేల విలువైన టేబుల్స్, కుర్చీలు అందజేశారు. ఆలమూరు శాఖ గ్రంథాలయం పై అంతస్తు నిర్మాణం పూర్తవడంతో, పాఠకుల సౌకర్యార్థం నూతన ఫర్నిచర్ ను దాత అందించినట్లు ఏఎంసి మాజీ చైర్మన్,తెదేపా నాయకుడు ఈదల నల్ల బాబు తెలిపారు. దాత వెంకటనారాయణను పలువురు అభినందించారు.

## జిల్లా ఎస్పీ,కొత్తపేట డిఎస్పీ వారి సూచనలతో జొన్నాడ కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్ బోర్డులు.





**ఆలమూరు,జూలై 17(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ,కొత్తపేట డిఎస్పీ, రావులపాలెం రూరల్ సిఐ సూచనలు మేరకు ఆలమూరు మండలంలోని నేషనల్ హైవే డివైడర్ పై జొన్నాడ జంక్షన్లో ట్రాఫిక్ సిగ్నల్ బోర్డులను(పోలీస్ కటౌట్లను) ఆలమూరు ఎస్సై జి నరేష్ ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ ఆంక్షలు పాటించాలని, హెల్మెట్ తప్పనిసరని, మద్యం తాగి గాని,సెల్ ఫోన్ మాట్లాడుతూ గాని,అతి వేగంగా గాని వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ ఆంక్షలు పాటించి ప్రమాదాల నుండి వాహనదారులు తమ కుటుంబాలు రోడ్డు పాలు అవకుండా కాపాడుకోవాలని ఎస్సై నరేష్ తెలియజేశారు.

## నాతవరం కోపరేటివ్ బ్యాంకు చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేసిన అప్పి రెడ్డి మహాలక్ష్మి అనే మాణిక్యం





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 17 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం కోఆపరేటివ్ బ్యాంక్ నూతన చైర్మన్గా గురువారం ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అప్పిరెడ్డి మహాలక్ష్మి అనే మాణిక్యం ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన ముందుగా కూటమి నాయకులతో బయలుదేరి నాతవరం బస్టాండ్ లో గల స్వర్గీయ మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం స్థానిక ఆంజనేయస్వామి గుడి వద్ద పూజలు నిర్వహించి అనంతరం ర్యాలీగా బయలుదేరి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాతవరం కోఆపరేటివ్ బ్యాంకు కి చేరుకొని వేదమంత్రాలతో పూజలు నిర్వహించి చైర్మన్గా బాధ్యతలు చేపట్టారు ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ మాజీ ఎంపీపీ నేతలు విజయ్ కుమార్ తెలుగుదేశం పార్టీ యువజన విభాగం అధ్యక్షులు శెట్టి లావ అప్పన విజయ్ బాబు చింతకాయల పెద్ది నాయుడు గొర్లి లావ శెట్టి నాయుడు ఎర్ర కాశీ విశ్వేశ్వరరావు పిన్ని రెడ్డి వాసు పిన్ని రెడ్డి జోగారావు అచ్చింతి మల్లయ్య అంకం రెడ్డి ఎర్రపాత్రుడు ఆశపు నూకరాజు శ్రీశైలపు సాయి దిమిలి సత్తిబాబు గాదె రమణ వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు నాతవరం కోఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్లు అప్పన సత్యనారాయణ చమ్మ చింత శెట్టి నాగేశ్వరరావు గుమ్మడికొండ పీకే గూడెం డైరెక్టర్లు గాడి లక్ష్మణరావు చింతకాయల గంగరాజు శృంగవరం కోఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్లు బొబ్బర జ్యోతి బాబు అంకుమరెడ్డి రామకృష్ణ తో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన అభిమానులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నమ్మించి మోసగించడంలో చంద్రబాబు దిట్ట

**క్రిష్ణగిరి జూలై 17 (అఖండ భూమి న్యూస్):** ప్రజలను నమ్మించి మోసగించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిట్ట అని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి విమర్శించారు. గురువారం మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో వైయస్సార్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుండి గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పలు ప్రజా సంక్షేమ పథకాలకు సంబంధించిన శిలాఫలకాలను ధ్వంసం చేయడం ప్రారంభించారన్నారు. అదేవిధంగా హంద్రీనీవా కాలువను పూర్తిచేసి రైతుల పంట పొలాలకు నీరు





తెచ్చిన స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని క్రిష్ణగిరిలో ధ్వంసం చేయడం తనకు ఎంతగానో బాధ కలిగించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వ హయాంలో వైయస్సార్ పార్టీ అమలు చేసిన పథకాలకు పేర్లు మార్చి ప్రజలకు అందిస్తున్నారని, ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న పథకాలను కాపీ కొట్టి ఈ రాష్ట్రంలో అమలు చేయడం చంద్రబాబు నైజం అని వైకాపా రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. మండలంలో అభివృద్ధి చేయాలే గాని అరాచకాలు కాదని ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి టిడిపి నాయకుల పై మండిపడ్డారు. తెలుగుదేశం కూటమి నాయకులకు ప్రజలపై ఏమాత్రం గౌరవం ఉంటే ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ముందుగా అమలు చేసి ప్రజల్లోకి రావాలని లేనిపక్షంలో ప్రజల తరపున వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడతామని జడ్పిటిసి సభ్యురాలు కేఈ సుభాషిని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆర్ బి వెంకటరాముడు, యూత్ కన్వీనర్ తాపల కొత్తూరు వెంకటేశ్వర రెడ్డి, జిల్లా కార్యదర్శి మాధవరావు, కంబాలపాడు కృష్ణమూర్తి ,సిహెచ్ ఎర్రగుడి భీమిరెడ్డి, సుభాష్, నీలకంఠ తిమ్మరాజు, జయరామిరెడ్డి, పలువురు వైకాప నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కుర్చీల వితరణ



**అనాపూర్ జూలై 17 (అఖండ భూమి న్యూస్):** రాపూరు రాపూరు పట్టణంలో ఉన్న సివికె ప్రభుత్వ జూనియర్ కళాశాలకు, రాపూరు పట్టణ వాసి, ప్రాధమిక ఆరోగ్య కేంద్రం డైరెక్టర్ డా. గజరా వేణుగోపాల్ మరియు అతని తనయుడు గజరా పెంచల సాయి కిషోర్ అధ్యాపకుల కొరకు కుర్చీలను అందించారు. సుమారు 5000 విలువ కలిగిన ఆరు కుర్చీలను కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి గారు, భౌతిక శాస్త్ర అధ్యాపకులు మరియు ఎన్ ఎస్ ఎస్ అధికారి జి. సాయికిరణ్ ఆధ్వర్యంలో కళాశాలకు అందించారు. తాము చదివిన ఈ కళాశాలకు ఏదైనా సహాయం చేయాలనే ఉద్దేశ్యం తో ఇలా చేశామని, మున్ముందు కూడా మాకు తోచిన విధంగా కళాశాలకు ఏదైనా తోడ్పాటు అందస్తామని పెంచల సాయి కిషోర్ తెలిపారు.

## ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ విధానాలను వివరించడమే లక్ష్యం..!

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి విశేష స్పందన..,!

ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్.. గారి సూచనలతో

**మాసాయిపేట జూలై 17 (అఖండ భూమి న్యూస్):** అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా గత ఏడాది కాలంగా టిడిపి ప్రభుత్వం సుపరిపాలన అందించిందని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించడమే లక్ష్యమని ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ.కాకర్ల సురేష్ పేర్కొన్నారు. గురువారం ఉదయగిరి మండలం మాసాయిపేట గ్రామంలో టీడీపీ యువ



నాయకులూ తుమ్మల కిరణ్ బాబు గారి , సారథ్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలో విశేష స్పందన లభించింది. ముఖ్యంగా మహిళలు తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధి చేకూరిందని సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు అందించి మాకు ఎంతో మేలు చేశారని ప్రశంసించారు. వృద్ధులు వికలాంగులు డయాలసిస్ పేషెంట్లు చంద్రన్న ఇస్తున్న పింఛన్ తో తల ఎత్తుకొని జీవిస్తున్నామన్నారు.ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా టిడిపి ప్రభుత్వం అందిస్తుందని ఈ అవకాశాన్ని అక్క చెల్లెమ్మలు, ఆడపడుచులు, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నాతవరంలో విష జ్వరాలపై ఇంటింటి సర్వే నిర్వహించిన ఆరోగ్య సిబ్బంది



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 17 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో పలు గ్రామాలలో గత కొద్దికాలంగా విష జ్వరాలు రావడం వల్ల ప్రజలు అస్తవస్థకు గురై ఉండడం వలన దీనిపై అయ్యన్న చొరవతో గత రెండు రోజులుగా మెడికల్ క్యాంపులు నిర్వహించి గురువారం వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి జ్వర పీడితుల వివరాలు సేకరించి వారికి సంబంధించిన మందులు పంపిణీ చేయడం జరిగింది దోమల లార్వాలను గుర్తించుట కొరకు 34 టీములు ద్వారా ఇంటింటి సర్వే నిర్వహించి నారు ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారి వివి రమణ నాతవరం మండల తాసిల్దార్ ఏ వేణుగోపాల్ పర్యవేక్షణ వైద్యులు 9 మంది పోలిపర్తి బైరాగి ఆశ వర్కర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరు పాల్గొన్నారు

## మనుగుల వారి మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా

**ఆలమూరు,జూలై 17(అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం ఆలమూరులో గురువారం ఘనంగా జరిగిన మనుగుల బాబ్జి,కృష్ణవేణి దంపతుల ముద్దుల మనవడు నీవేద ఈశ్వర్ ఆర్యన్ మొదటి పుట్టినరోజు వేడుక సందర్భంగా పుట్టినరోజు ఫంక్షన్లో పాల్గొని చిరంజీవి చిన్నారి



బాబుని ఆశీర్వదించిన ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.ఈ కార్యక్రమంలో చల్లా నానాజీ,చల్లా భూషణం,చల్లా సుధీర్ కుమార్,ఎలుగుబంటి బూరయ్య,చిన్నం సత్యనారాయణ,నామాల ఏసురాజు(సాక్షి రాజు),పూల శివ,కడియాల శ్రీను,రేవాడ నరేష్,కేబుల్ మురళీ,నార్కెడుమిల్లి వెంకన్నబాబు,తాకాసి ఏసు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి మృతి పై సమగ్ర విచారణ జరపాలి

సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పందిటి సుబ్బయ్య



**నెల్లూరు జూలై 17 (అఖండ భూమి న్యూస్):** నెల్లూరు పెంచలయ్య హాస్పిటల్ లో డీ ఫార్మసీ విద్యార్థి శ్రీకాంత్ మృతికి సంబంధించి పూర్తిస్థాయి విచారణ జరపాలని, శ్రీకాంత్ కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పందిటి సుబ్బయ్య ఆధ్వర్యంలో, మృతుడి తల్లి మరియు కుటుంబ సభ్యులతో కలిసి గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో, ఎ ఎస్పీ సౌజన్యకు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా పందిటి సుబ్బయ్య మాట్లాడుతూ , డి ఫార్మసీ చదువుతున్న విద్యార్థి జానా శ్రీకాంత్ (22) నెల్లూరులోని పెంచలయ్య వైద్యశాలలో అనుమానాస్పదంగా మృతి చెందాడని చెప్పారు . దీనిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు . మృతుడు కుటుంబ సభ్యులకు తెలియకుండా మేమే బంధువులం అంటూ పెంచలయ్య వైద్యశాల సిబ్బంది పోస్ట్ మార్టంకి పూనుకోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు .

## వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాపూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు

**వెంకటగిరి జూలై 17 (అఖండ భూమి న్యూస్):** వెంకటగిరి వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ కి జన్మదిన సందర్భంగా గురువారం వెంకటగిరిలోని ఆయన నివాసంకు వెళ్లి కురుగొండ్ల రామకృష్ణ గారికి శాలువాతో



సత్కరించి కేక్ కటింగ్ చేయించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన రాపూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు.. శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాపూరు మండల అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి, తిరుపతి పార్లమెంట్ వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి టిఎన్ ప్రసాద్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ, రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పచ్చగల రత్నయ్య, పట్టణ అధ్యక్షులు ఏదోటి కోటి నాయుడు, మండల ఉపాధ్యక్షులు కాజా మొహనుద్దీన్ , మెంటా బాబు , చింతగుంట రాజా, శ్రీపురం రాజా, పచ్చ నరేష్ నాయుడు, మతకాల వసంత కుమార్, శ్రీహరి రెడ్డి, చంద్ర, ఆవుల రమేష్, పుల్లయ్య, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## 19 న విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఎలమంచిలి జూలై 17 (అఖండ భూమి న్యూస్):** ఎలమంచిలి మండలం పరిధిలో 33/11 పురుషోత్తపురం సబ్ స్టేషన్ పరిధిలో 11 కె.వి ఫీడర్ లో ఆర్ డి ఎస్ ఎస్ పనుల నిమిత్తం ఈ నెల 19 న ఎలమంచిలి మండలంలో పులపర్తి,పి ఎన్ ఆర్ పేట,బయ్యవరం, గ్రామాల్లో ఉదయం 9 గం.ల నుంచి 5గం.ల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్టు అనకాపల్లి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.వినియోగదారుల ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## కోపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ గా నాగేశ్వరరావు....



**ఎస్ రాయవరం మండలం జూలై 17 (అఖండ భూమి న్యూస్):** మండలం లో ఎంతో కాలం నుంచి టిడిపికి పనిచేస్తున్న తుంపాల నాగేశ్వరరావు ఆయన సేవలను మెచ్చి కోపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ గా నియమించారు. గురువారం ప్రెసిడెంట్ గా ప్రమాణ మండల పార్టీ అధ్యక్షుడు అమలకంట అబద్ధం సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు ఆయనకు పలువురు అభినందనలు తెలియజేశారు

## శంకవరం వేళంగి ఆర్టీసీ బస్సును పునరుద్ధరించండి

బిజెపి పార్టీ పూర్వ అధ్యక్షులు: చిలుకూరు రామకుమార్..



**జూలై 17 (అఖండ భూమి న్యూస్):** మండలంలో గల శంఖవరం నుంచి వేళంగి వరుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సును పునరుద్దరించాలని జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.శ్రీనివాసరావును జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్వ అధ్యక్షుడు రామ్ కుమార్ చిలుకూరి గురువారం కోరారు. కాకినాడ ఆర్టీసీ కార్యాలయంలో శ్రీనివాసరావును కలిసి రామ్ కుమార్, పార్టీ నేతల బృందం వినతి పత్రాన్ని సమర్పించారు. రామ్ కుమార్ మాట్లాడుతూ... గతంలో సుమారు 10 ఏళ్ళ క్రితం వరకూ తుని, కాకినాడ ఆర్టీసీ డిపోల నుంచి శంఖవరం నుంచి గౌరంపేట, శృంగధార, పెదమల్లాపురం మీదుగా వేంగి గ్రామానికి 19 కిలో మీటర్ల దూరం పొడవునా ఆర్టీసీ బస్సులు ప్రజా రవాణా సేవలను అందించేవని చెప్పారు. అయితే అనంతరం కాలంలో రోడ్డు బాగా ధ్వంసమైన నేపథ్యంలో బస్సు సర్వీసులను రద్దు చేశారు. ఈ రోడ్డును ఆర్నెల్ల క్రితం పునర్నిర్మించి నప్పటికీ కూడా ఇంకా బస్సును పునరుద్దరించలేదని రామ్ కుమార్ గుర్తుచేశారు. గిరిజన కు గ్రామాల ప్రజల రవాణా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బస్సు సర్వీసులను యధావిధిగా పునరుద్ధరించాలని రాంకుమార్ బృందం కోరింది. బస్సులను పునరుద్ధరించడానికి ఉన్న అన్ని అవకాశాలనూ అధ్యయనం చేసి తగు చర్యలు తీసుకుంటామని కాకినాడ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.శ్రీనివాసరావు సానుకూలంగా ప్రతిస్పందించారు. ఈ కార్యక్రమంలో రంభాల వెంకటేశ్వరరావు, బొలిశెట్టి రామకృష్ణన్, పెండెం బాబ్జీ, సలాది నాయుడు తదితరులు రాంకుమార్ వెంట ఉన్నారు.

## శంఖవరం మండల భా.జ.పా. అధ్యక్షునిగా గంటా వరహాలబాబు నియామకం..



**శంఖవరం జూలై 17 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా నెల్లిపూడికి చెందిన అదట్రా వరహాలబాబు నియామకం అయ్యారు. బికాం చదువుకున్న ఉన్నత విద్యావంతుడైన ఈయన స్థానికంగా వ్యవసాయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాల్లో పాలు పంచుకుంటున్నారు. గతంలో ఒక పర్యాయం ఇదే మండలంలో ఇదే అధ్యక్ష పదవిని చేపట్టి తన శక్తి మేరకు పార్టీకి సముచిత సేవలను అందించారు. కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు ఆదేశాలతో ఈ నియామకం చేపట్టారు. ఈ నియామకం విషయమై నెల్లిపూడిలోని తన నివాసంలో గురువారం నిర్వహించిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో ప్రత్తిపాడు భా.జ.పా. నేత ఘంటా బాలుదొర ప్రకటించారు. నాకు ఈ పదవీ అవకాశం ఇచ్చిన రాష్ట్ర పార్టీకి, జిల్లా అధ్యక్షులకు, నియోజకవర్గ పార్టీ నాయుకులకు నూతన అధ్యక్షుడు గంటా వరహాలబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయుకులు, రాష్ట్ర ధార్మిక సెల్ కొకన్వీనర్ కామర్సు చిరంజీవి, రాష్ట్ర యువమోర్చా కార్యవర్గ సభ్యులు అదట్రా వెంకన్నదొర, మండల ప్రధాన కార్యదర్శి బొమ్మిడి లోవరాజు, మునశాల రాజు, జంగం శివశంకర్, ఎస్.ఆర్.ఎస్. నారాయణ, మెరపల శివ పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు వేగవంతం,



**సీతారాంపురం జూలై 17 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మండల టిడిపి కోఆర్డినేటర్ చింతల శీను పేర్కొన్నారు, గురువారం సీతారాంపురం లోని టిడిపి కార్యాలయంలో టిడిపి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు, ఈ సమావేశంలో చింతల శీను మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి అయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు సీతారాంపురం మండలంలో ఇప్పటికే ప్రారంభించామని ప్రతి కార్యక్రమం కొద్దిగా వెనకంజలో ఉందని గ్రామ గ్రామాన కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందజేస్తున్న పథకాల సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కోరారు, అనంతరం బస్టాండ్ సెంటర్ వద్ద ప్రతి దుకాణం వద్దకు వెళ్లి కరపత్రాలు పంచుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకుడు గాజులపల్లి చంద్రారెడ్డి, వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు, సోమనబోయిన రాజా, పసుపులేటి వికాస్ బాబు, సీనియర్ నాయకుడు ముత్తుకూరు వెంకటసుబ్బయ్య, ఆలూరు వెంకటరమణయ్య, తురక వెంకటేశ్వర్లు, ఇశ్రాయిల్, జాషువా, నల్లి రామయ్య, తోట ఏడుకొండలు, పెద్ద గౌసు, తమ్మిశెట్టి రమణయ్య, విజయ్, మాజీ ఎంపిటిసి శేఖర్, దాదిపోయిన లక్ష్మయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు

-ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ

-ట్రాఫిక్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 17 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మండలం చేపూర్ శివారు లోని క్షత్రియ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు గురువారం ట్రాఫిక్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ మాట్లాడుతూ తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదవుతాయని హెచ్చరించారు. వాహనాలు నడిపేవారు హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరి పాటించాలని కోరారు. ఫోన్లో మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, దీనివల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. అనంతరం క్షత్రియ కళాశాల యాజమాన్యం ట్రాఫిక్ ఏసిపి, ఎస్సై, ఇరాడ్ మేనేజర్ లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సదస్సులో ట్రాఫిక్ ఎస్సై రఘుపతి, ఇరాడ్ మేనేజర్ వర్ష, విద్యార్థులు, కళాశాల ఫ్యాకల్టీ తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానం శ్రీశైలం లోదత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు



**శ్రీశైలం జూలై 17 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం లో,లోకకల్యాణంకోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థాన సేవగా పర్యాతి సేవగా ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మవిష్ణుమహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. గా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో రీడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు.. శ్రీపాదవల్లభుల జన్మ తరువాతి మహారాష్ట్రలోని కరంజనగరములో వృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామువారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజుని శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. వృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన వక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు.. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది,,,.

## ఉపాధి హామీ పనులలో జరుగుతున్న అవినీతిని పట్టించుకోని అధికారులు



**వరికుంటపాడు జూలై 17 (అఖండ భూమి న్యూస్):**. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం లోని వరికుంటపాడు మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులలో భారీ అవినీతి జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. వరికుంటపాడు మండలంలోని 24 పంచాయతీలలో ఉపాధి హామీ పనులలో మస్టర్లు దగ్గర నుండి ఫీల్డ్ వరకు ప్రతి చోట భారీ అవినీతి. గతంలో ఉపాధి హామీ పనుల మీద సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు అడిగిన ఇప్పటికి దాదాపు రెండున్నర సంవత్సరం గడుస్తున్న ఒక్క విషయంలో కూడా సమాచారం ఇవ్వకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట. ఉపాధి హామీ పనులకు మస్టర్లు వేయాలంటే డబ్బులు.. డిమాండు పెట్టాలంటే డబ్బులు.. కూలి ఎక్కువ పడుతుంది డబ్బులు ఇస్తే అనే ఆశలు చెబుతూ ఉపాధి హామీ కూలీల నుండి ప్రతి ఒక్కరి నుండి వారానికి 100 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వీడియో సాక్ష్యాలతో సహా ఉన్న అధికారులకు అవేమీ పట్టడం లేదు.. కొన్ని పంచాయితీలలో ఉపాధి హామీ పనులు చేసిన చోటనే మరల జెసిబిలను ఉపయోగించి పనులు చేసినట్లు రికార్డులు సృష్టించి నగదు దోచుకున్న అధికారులు మాత్రం మౌనం అనే మంత్రాన్ని జపిస్తూ ఉన్నారు.. ఏ స్థాయిలో ఎవరికి ఎంత ముడుపులు అందుతున్నాయో అవినీతి ఏ స్థాయిలో ఉందో వరికుంటపాడు మండలంలో అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం. ఉపాధి కూలీల మస్టర్ల విషయంలో గ్రామంలో ఉన్న మనుషుల కంటే జిల్లాల వెలుపల ఉన్నవారికి రాష్ట్రం వెలుపలో ఉన్న వారికి దేశం వెలుపల ఉన్న వారికి మరీ విచిత్రంగా చనిపోయిన వారికి సైతం నగదు విడుదలవుతున్నప్పుడు ఆ డబ్బు ఎవరు జేబులు నింపటానికి.. గ్రామములో అర్హత కలిగిన ఉపాధి కూలీల కు ఎందుకు జాబ్ కార్డులు ఇవ్వడం లేదు. ఫీల్డ్ అసిస్టెంట్ స్థాయి నుండి టీ ఏ లు సి ఓ లు ఏపీవోలు ఇలా ఎవరి స్థాయికి వారు దండుకొని సామాజిక న్యాయంలో భాగంగా ఒకరి తప్పులను ఒకరు ఎత్తిచూపుకోకుండా పక్కా ప్రణాళికతో ఉపాధి హామీ నిధులను దిగమింగుతున్న ఎవరు పట్టించుకునే స్థితిలో లేరు. ఉపాధి హామీ పథకంలో పనిచేసే కొంతమంది సిబ్బంది రాజకీయరంగు పులుముకొని తాము సంపాదించిన అవినీతి సొమ్ముతో నాయకుల ప్రశంసలు పొందడానికి రకరకాల సాధనాలు ఉపయోగిస్తున్నారు ప్రజా పాలకులు కొంతమంది తమ వారేనని చూసి చూడనట్లు పోవడంతో అవినీతిని పెంచి పోషిస్తుండడంలో వారిది కూడా భాగస్వామ్యం ఉంది. వరికుంటపాడు మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ కూలీల పనుల మీద అవినీతిని అరికట్టే విధంగా ఉదయగిరి నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## నంద్యాల జిల్లాశ్రీశైలం దేవస్థానంలో ఇది నిజమేనా




**శ్రీశైలం జూలై 17 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల: శ్రీశైలం ఆలయ ఒప్పంద ఏ ఈగ విధులు నిర్వర్తించిన నేక్కుమార్కు మళ్ళీ పోస్టింగు ఇవ్వడం అన్ని వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులు క్యూలైన్లలో సౌకర్యవంతంగా కూర్చోవడానికి ఎయిర్పోర్ట్ ఖర్చీలను కొనుగోలు చేశారు. సుమారు రూ. 50 లక్షల వరకు కొనుగోళ్లకు వెచ్చించినట్లు సమాచారం?. కొనుగోలు చేసిన కుర్చీలుకొద్ది వారాలకే దెబ్బతినడంతో? వాటి నాణ్యతపై? పలు అనుమానాలు తలెత్తాయి?. ఈవో ఎం. శ్రీనివాసరావు వాటిని పరిశీలించి వాటి నాణ్యత సరిగ్గా లేనట్లు గుర్తించారు. ఖరీదైన ఎయిర్పోర్ట్ కుర్చీల పేరుచెప్పి అక్రమాలకు

**శ్రీశైలం ఆలయ పూర్వ ఏ ఈ కి మళ్లీ పోస్టింగు**

పాల్పడ్డారన్న ఆరోపణలు? రావడంతో శ్రీశైలం దేవస్థానం ఆలయ ఈ ఓ .శ్రీనివాసరావు విచారణకు ఆదేశం చారు. ఈ .మురళికి విచారణ బాధ్య తలు అప్పగించారు. కొనుగోళ్ల వ్యవహారంలో కీలకపాత్ర పోషించిన ఏఈ భవన్ ను విధుల నుంచి తప్పించారు. ఆయన కాంట్రాడ్డు ఉద్యోగి కావడంతో నేరుగా విధులు నుంచి తొలగించారు. అయితే ఆయనను ఎలాగైనా విధుల్లోకి తీసుకోవాలంటూ కొందరు తెదేపా నాయకుల నుంచి ఆలయ ఉన్నతాధికారులపై తీవ్రమైన ఒత్తిళ్లు వచ్చి నట్లు సమాచారం తోపాటు భవన్ కుమార్ పై వచ్చిన ఆరోపణను విచారణ చేయాల్సిన 2.6 మురళి కూడా తాను విచారణ బాధ్యతలు నిర్వర్తించ లేదని తేల్చిచెప్పారు. వేరే ఎవరికైనా ఆ బాధ్యత అప్పగించాలంటూ ఈవోకు అధికారి కంగానే లేఖ రాశారు. దాంతో నేటి వరకు ఆ కుర్చీల కొనుగోళ్లపై విచారణ ఇంకా మొదలేకాని పరిస్థితి తలెత్తింది. విచారణ బాధ్యత ఆయన ఎవరికి అప్పగించాదన్న విషయాన్ని నేటికీ అధికారికంగా ప్రకటించలేదు. మరో పక్క భవన్ కుమార్ నిధుల్లోకి తీసుకోవా లని ఒత్తిళ్లు అధికం కావడంతో శ్రీశైల దేవస్థానం ఆలయ ఈవో ఆయన్ను మళ్లీ విధుల్లో చేర్చుకున్నారు. అంటే ఈ ఆలయంలో ఏమి జరిగినా ఎలా విధులు నిర్వహిస్తున్న వాటిపై ఎలాంటి చర్యలు శ్రీనివాసరావు తీసుకోకపోవడం కారణాలు ఏంటి నిన్న గాక మొన్న జరిగిన సంఘటనలు కూడా చూసిన ఈవో ఈయన్ని ఎలా విధుల్లో చేర్చుకుంటారని ఈ విషయం భక్తులు అంతా ముక్కుపై వేలు వేసుకునే పరిస్థితి నెలకొందని చెప్పవచ్చు అని భక్తులు అనుకుంటున్నారు?

## శంఖవరం గ్రామంలో ఘనంగా పరదేశమ్మ మహొత్సవాలు..



భారీ స్థాయిలో అన్న సమారాధన...



**శంఖవరం జూలై 17 (అఖండ భూమి న్యూస్):** ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని శంఖవరం గ్రామంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీశ్రీ పరదేశమ్మ తల్లి ఆలయంలో నిర్వహించిన జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, భక్తులు కలిసి ఈ మహోత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకారాలతో ముస్తాబు చేయడంతో పాటు ఆలయ పరిసరాలు సైతం విద్యుద్దీపాలతో మెరిపించాయి. ఈ మహోత్సవాలలో స్థానికులు పెద్ద సంఖ్యలోపాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకొని పూజలు నిర్వహించారు. భక్తుల రాకతో ఆలయం జనసంద్రంగా మారింది. ముఖ్యంగా గురువారం రోజున నిర్వహించిన భారీ అన్నసమారాధన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల నుండి వేలాదిమంది భక్తులు విచ్చేసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా శంఖవరం మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "అమ్మవారి ఆశీస్సులతో గ్రామం శాంతి, సమృద్ధులతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ తరహా మహోత్సవాలు సమాజంలో ఒకతెగువ, ఐక్యతకు ప్రతీకలు" అని తెలిపారు.ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, "ప్రతి సంవత్సరం ఆదరణ పెరుగుతోందని, ఈ సాంప్రదాయ వేడుకలు గ్రామ సమైక్యతను, ఆధ్యాత్మికతను పెంపొందిస్తున్నాయని" అన్నారు. అన్నసమారాధన ఏర్పాట్లు భద్రంగా, శాస్త్రీయంగా ఉండేలా కసరత్తు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనిగిరి బాబి, బి.వాసు, వరప్రసాద్, ఉప సర్పంచ్ కుమార్, సకిరెడ్డి ప్రభాకర్, జట్ల శ్రీను, రౌతు శ్రీనివాస్, శివ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఐలయ్య







**భువనగిరి జూలై 17 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంత రావులు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, మున్సిపల్ కమీషనర్ లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లడుతూ అధికారులందరూ సమన్వయంతో పని చేస్తూ ఇందిరమ్మ ఇండ్లపై దృష్టి సాధించాలని పిలుపునిచ్చారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులు చేపట్టిన ఇండ్లు పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మట్టి, ఇసుక కొరత లేకుండా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణపు పనులు పూర్తి చేయడంలో యాదాద్రి భువనగిరి జిల్లాను అగ్రగామి గా నిలిపేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంతే త్వరగా బిల్లులు కూడా అందిస్తామని లబ్ధిదారులకు చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేశారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. మండలం వారీగా కేటాయించిన లబ్ధిదారుల ఇండ్ల మంజూరీ చేసిన వాటిలో ఎన్ని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి, అవి ఏ దశలో ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుల ఎంపిక, గ్రౌండింగ్ విషయంలో వెనుకంజలో ఉన్న మండలాలను గుర్తించి, లక్ష్య సాధన కోసం అంకిత భావంతో పని చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను నేరుగా కలిసి, వారు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని సూచించారు, లబ్ధిదారులకు సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను నిశిత పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలకు నిధుల సమస్య ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు, నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులకు ఆయా దశలను బట్టి వెంటవెంటనే వారి ఖాతాలలో నిధులు జమ చేయడం జరుగుతోందని హామీ ఇచ్చారు. పునాది స్థాయి వరకు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకునేలా అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇల్లు పునాది తీసుకునేలా అధికారులు చొరవ చూపాలని సూచించారు. పునాదిస్థాయి పూర్తయిన వారికి ప్రతి సోమవారం లక్ష రూపాయలు వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జడ్పీ సీఈఓ శోభారాణి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ విజయసింగ్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.....

అఖండ భూమి

శుక్రవారం 18-07-2025

# పే స్కేల్ ఉద్యోగి సంఘంలో సభ్యురాలిగా ఎలా ఉంటుంది

- నేను ప్రశ్నించడంతో మెప్మా సైట్లో పేర్లు మార్పు
- మెప్మా టీఎంసీ శ్వేతపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలి

పేద వారి కి చేరవలసిన ప్రభుత్వ పథకలు ఎలా వర్తిస్తుంది.. పేస్కె ల్ ఉద్యోగకి

జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్తో పాటు పోలీసు అధికారులకు ఫిర్యాదు




**సూర్యాపేట, జూలై 17 (అఖండ భూమి న్యూస్):** పేదరిక నిర్మూలన సంస్థలు లో పే స్కేల్ ఉద్యోగి మహిళా పొదుపు సంఘం లో సభ్యురాలుగా ఉండేందుకు నిబంధనలు ఒప్పుకోవని అలాంటిది మెప్మాలో టీఎంసీగా విధులు నిర్వహిస్తున్న శ్వేత పొదుపు సంఘంలో సభ్యురాలుగా ఉండి ఇటీవల మార్చిలో రూ 20లక్షల రుణం పొందినట్లు జిల్లా కేంద్రానికి చెందిన మాజీ మెప్మా ఆర్పీ కోన్నె మంజుల ఆరోపించారు. ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మెప్మాలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న టీఎంసీ శ్వేత, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వారిని ఉద్యోగాల నుంచి తొలగించాలని ఉన్నతాధికారులను కోరారు. సూర్యాపేట మున్సిపాల్టీలో 2008 నుంచి 2017 వరకు తాను ఆర్పీగా పని చేశానని తన హయాంలో శ్వేతకు రూ 80వేలు ఇచ్చానని అనంతరం ఆ డబ్బులు తనకు ఇవ్వలేని శ్వేత బుకాయించడంతో నాటి మెప్మా పీఆర్పీ ఆదేశాల మేరకు తాను ఆ డబ్బులను ప్రామిసరీ నోటు రాసిచినట్లు తెలిపారు. అనంతరం తనను ఆర్పీగా ఉద్యోగం నుంచి తొలగించారని ఇటీవల శ్వేత పోలీస్టేషన్లో ఉండి నాకు ఫోన్ చేసి నువ్వు డబ్బులు కట్టకుండా కట్టే వాళ్లను కూడా కట్టనివ్వవా అంటూ అసభ్య పదజాలంతో దూషించిందన్నారు. ఇదే విషయమై తాను ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశానని తెలిపారు. మామిళ్ళగడ్డలో భవిత పొదుపు సంఘంలో మెప్మా టీఎంసీ శ్వేత సభ్యురాలుగా ఉందని మార్చిలో రూ 20లక్షల లోన్ తీసుకుందన్నారు. పే స్కేల్ ఉద్యోగి ఎలా సంఘంలో ఉంటుందని తాను హైద్రాబాద్ మెప్మా కార్యాలయంలో ఆధారాలతో పిర్యాదు చేయగా వారు ఆమెను ప్రశ్నించడంతో మెప్మా సైట్లో అక్రమంగా తన పేరును తీయించుకొని వేరే వాళ్ళ పేర్లు పెట్టిందని అందుకు సంబందించిన అన్ని ఆధారాలు నా వద్ద ఉన్నాయన్నారు. ఈ విషయమై తాను ఫిర్యాదు చేశానని టీఎంసీ శ్వేత మెప్మా ఆర్పీలు అన్నేపర్తి రాణి, కోలా మంగ, మంత్రాల పద్మ, గొనే విజయమ్మ, నూకల విజయ, పల్స విజయ, కప్పల పద్మ, తిరునగరు గీతదేవిలు తనను బెదిరింపులకు గురి చేస్తున్నారని వారి నుంచి నాకు ప్రాణహాని ఉందన్నారు. పే స్కేల్ ఉద్యోగి సంఘ సభ్యురాలుగా ఎలా ఉందో మెప్మా సైట్లో ఆమె పేరు ఎవరి తొలగించారు ఎందుకు తొలగించారు జిల్లా ఉన్నత అధికారులు విచారణ చేస్తే మెప్మా టిఎంసి శ్వేతను ఉద్యోగం నుంచి తొలగించడంతో పాటు సహకరించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై తాను జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు.

# మహిళలు స్వయం శక్తితో అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది







**ఆలేరు జూలై 17 (అఖండ భూమి న్యూస్):** మహిళలు ఆర్థికంగా ఎదిగి బలోపేతం అవ్వడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని వైఎస్ఎన్ గార్డెన్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా ఆలేరు నియోజగవర్గ, ఆలేరు పట్టణ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోనిర్వహించిన కార్యక్రమానికి ఆయన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఏ సంక్షేమ కార్యక్రమం మొదలుపెట్టిన ముందుగా మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని గుర్తు చేశారు, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ముఖ్యమంత్రి ఆలోచన అని అందుకు ప్రతి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమానికి మహిళలకే అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళలకు అనేక రంగాలలో ముందు వరుసలో ఉండేందుకు కృషి చేస్తున్నామని వివరించారు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, నియోజకవర్గంలో 50 శాతం ఐకేపి సెంటర్ లు మహిళల కే ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. మహిళల అభివృద్ధి తోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని నమ్మిన ముఖ్యమంత్రి మహిళల అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వం వచ్చిన మొదటిలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని గుర్తు చేశారు. మహిళలకు 200 ఉచిత కరెంట్, 500 రూపాయలకే వంట గ్యాస్ ఇచ్చి మహిళలను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం బస్సుల యాజమాన్యులుగా మహిళలను చేయబోతుందని తెలిపారు. పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్ల ద్వారా అన్ని రంగాల్లో మహిళలు ఆర్థికంగా బలోపేతం అవుతారన్నారని వివరించారు. కరెంటు ఉత్పత్తి అయ్యేందుకు సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటులో మహిళలకు ప్రభుత్వమే భూమి ఇచ్చి మహిళలను అభివృద్ధి చేయాలనే ముఖ్యమంత్రి ఆలోచన అని అన్నారు. మహిళా సంఘాలు బలోపేతం చేయడానికి గతంలో 18 నుంచి 20 సంవత్సరాలు ఉంటే ఈ ప్రభుత్వం వచ్చాక ఇప్పుడు 15 నుంచి 62 సంవత్సరాల వరకు సభ్యత్వం ఇస్తున్నామన్నామని అన్నారు. ఏమైనా ప్రమాదం జరిగితే 10 లక్షలు మహిళలకు ప్రమాద బీమా కింద ఇవ్వడం జరుగుతుంది చెప్పారు. ఎవరైనా మరణిస్తే బ్యాంకులో రుణం ఉన్న కూడా ప్రభుత్వమే చెల్లించి, మహిళల కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూసేందుకు ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేయడానికి ప్రభుత్వం మహిళలను ముందుకుతీసుకువెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు కూడా మహిళల పేరు మీదనే ఇచ్చామని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు అతి పేదరికంతో ఉంటే మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇచ్చే గొప్ప కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ముందుకు తీసుకువెళుతున్నామని వివరించారు. పునాది పూర్తయిన వెంటనే లక్ష రూపాయలను ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అన్నారు, తదుపరి పిల్లర్ స్థాయి, స్లాబ్ స్థాయి పూర్తయిన తర్వాత డబ్బులు జమ అవుతున్నాయని చెప్పారు. ఇల్లు త్వరగా పూర్తి చేసుకున్న వారికి గృహప్రవేశానికి నూతన వస్త్రాలు పెట్టి గొర్రె పొట్టేలు ఇస్తున్నానని అందుకు లబ్ధిదారులు త్వరగా ఇల్లు పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇంట్లో మహిళలు ఆర్థికంగా పెరిగితే కుటుంబం అంతా సంతోషంగా ఉంటారని చెప్పారు. ప్రభుత్వం ప్రతి పేద వారు కడుపు నిండా తినాలనే లక్ష్యంతో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు. ఎమ్మెల్సీ నెల్లకంటి సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చాక మహిళల కోసం అనేక పథకాలు ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకున్నదని చెప్పారు, సమగ్ర అభివృద్ధి జరగాలంటే ముందుగా మహిళా అభివృద్ధి జరగాలని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తూ ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఇంత ఘనంగా నిర్వహించుకుంటున్నామంటే మహిళలకే ప్రభుత్వం అన్ని రంగాలలో అధిక ప్రాధాన్యమిస్తుందని తదనగుణంగా మహిళలు ఆర్థికంగా బలోపేతం అవుతారన్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి సంక్షేమ పథకంలో మహిళలను భాగస్వామ్యం చేస్తుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మహిళలు కాంట్రాక్టర్ లుగా మారి నిర్మాణాలు చేపట్టారని వివరించారు. పలు అభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, అద్దె బస్సులు, స్కూల్ యూనిఫామ్ కుట్టుడు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ వంటి సంక్షేమ పథకాలు మహిళలకు ఇవ్వడం మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రభుత్వం చేస్తున్న కృషికి నిదర్శనం అని అన్నారు. మహిళ సంఘాలకు రుణ భీమా, ప్రమాద బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పించిందని వివరించారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సెర్ఫ్ ఆధ్వర్యంలోపంపిణీ చేసిన చెక్కుల వివరాలు మహిళ సంఘ సభ్యులకు వడ్డీ లేని రుణాలు 1,44,20,489 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. స్వయం సహాయక సంఘ సభ్యురాల నామిని (కటికల కిష్టయ్య ) కు ప్రమాద బీమా 10,00,000లక్షల రూపాయల చెక్కును సందర్భంగా అందించారు. ఆలేరు నియోజకవర్గం మహిళా సభ్యులకు బ్యాంకు రుణాలు 51,77,26,000 రూపాయల చెక్కును స్పందించారు. మహిళా సంఘ సభ్యులకు రుణ బీమా క్లెయిమ్స్ 11,53,008 రూపాయల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.....

# టెండర్లు పిలిచి, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలి




**భువనగిరి జూలై 17 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్స్, పేషంట్ కేర్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్లో జరిగిన మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భువనగిరి జిల్లా హాస్పిటల్ లో ప్రస్తుతం ఉన్న శానిటేషన్ టెండర్కాల పరిమితి ఆగస్టు నెలతో ముగిస్తున్నాను వెంటనే కొత్త టెండలను పిలిచి, కనీస వేతనం ప్రతి కార్మికుడికి 26 వేల రూపాయలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాజంలో జరుగుతున్న ధరలకు అనుకూలంగా కార్మికుల వేతనాలు పెరగకపోవడం, చాలీచాలని వేతనాలతో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి మార్చాల్సిన కనీస వేతన చట్టాలు 10 సంవత్సరాలకు పైగా తెలంగాణ రాష్ట్రంలో మార్చకపోవడం వలన కార్మికులు కనీస వేతనాలకు నోచుకోవడం లేదని చెప్పారు. తక్షణమే కనీస వేతన చట్టాలను సవరించి హాస్పిటల్ కార్మికులకు 26 వేల రూపాయలు వేతనం అందే విధంగా కొత్త టెండర్లలో పొందుపరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరు అయినప్పటికీ కార్మికుల సంఖ్య పెంచనందున కార్మికులపై అధిక భారం పడుతుందని అన్నారు. వెంటనే షిఫ్ట్ విధానాన్ని అమలు చేసి పెండింగ్లో ఉన్న బకాయి వేతనాలను చెల్లించి, పండుగ, జాతీయ సెలవులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్, మెడికల్ కాంట్రాక్టు కార్మికులు గుండు వాని, మెదబోయిన లక్ష్మమ్మ, జెర్రిపోతుల కమలమ్మ, నీలం నరసింహ, బట్టుపల్లి లావణ్య, బట్టు కృష్ణవేణి, భారతమ్మ, నాగరాణి, శారద, విజయలక్ష్మి, పద్మ, తదితరులు పాల్గొన్నారు....

# అడవిలో నుండి జనంలోకి మావోయిస్టు నేతలు



**ఆలేరు జూలై 17 (అఖండ భూమి న్యూస్):** మావోయి స్టు నేతలు జనజీవన స్రవంతిలో కలసిపోతున్నారు. అనేకమంది మావోలు ఆయుధాలు విడిచి జనంలోకి వస్తున్నారు. ఇటీవల రాచకొండ పోలీసుల ఎదుట ఇద్దరు మావోయి స్నేహితులు నిండిపోయారు. జననాట్యమండలి వ్యవస్థాపకులు సంజీవ్, అతని భార్య పోలీసులకు లొంగిపోయారు. ఆంధ్ర, తెలంగాణ దండకారణ్య ప్రాంతంలో పనిచేసిన వీరు గద్దర్ తో పాటు జననాట్యమండలి వ్యవస్థాపకులుగా ఉన్నారు. దొండకారణ్యం స్పెషల్ జూన్ కార్యదర్శిగా కూడా సంజీవ్ పనిచేశారు. ఆయన భార్య వీణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఇద్దరినీ గురువారం మధ్యాహ్నం 12 గంటలకు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు మీడియా ముందు ప్రవేశపెట్టారు. రెండు రోజుల క్రితం లచ్చన్న, చౌదరి అంకు బాయ్స్ రామగుండం పోలీసుల ఎదుట లోనికి పోయిన విషయం తెలిసిందే. వారం వ్యవధిలోనే నలుగురు కీలక నేతలు పోలీసుల ఎదుట నింజి పోవడం చర్చనీయాంకంగా మారింది. మావోయిస్టు పార్టీని అంతమొందించడమే లక్ష్యంగా 2024 జనవరి నుండి కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్ లో ఎంతోమంది మావోలు ప్రాణాలు కోల్పోయారు. అన్న ము మావోయిస్టు కీలక నేతలు ఒక్కొక్కరిగా నేలరాళుతున్నారు. దీంతో మావోయిస్టులు పోలీసులకు లొంగిపోతున్నారు. ఆపరేషన్ కగార్ మొదలైన నాటి నుండి నేటి వరకు దాదాపు 85 మంది మావోయిస్టు కీలక నేతలు హతమయ్యారు. వేల సంఖ్యలో జవాన్లు ఆపరేషన్ కాగార్ లో పాల్గొని మావోయిస్టులను మట్టు పెట్టే పనిలో నిమగ్నం అయి ఉన్నారు. మావోయిస్టులు ఎటు తప్పించుకోకుండా చేయడంతో పాటు వారి నివాస స్థావరాలను ధ్వంసం చేస్తూ, ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వారికి నిలువ నీడ లేకుండా చేయడం, ఆర్థిక, ఆరోగ్యపరంగా మావోయిస్టులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ క్రమంలోనే పెద్ద సంఖ్యలో మావోయిస్టులు పోలీసుల ముందు లొంగిపోతున్న పరిస్థితి నెలకొన్నది. సమ సమాజ స్థాపన కోసం అరణ్యంలోకి వెళ్లిన మావోయిస్టులు, మావోయిస్టు లేకుండా చేస్తామన్న కేంద్ర ప్రభుత్వ పంతంతో నెలకున్న పరిస్థితులలో ఎవరిది పై చేయి అవుతుందో కాలమే నిర్ణయిస్తుంది....

# బస్సు నడిపిన ప్రభుత్వ విప్ బీర్ల





**ఆలేరు జూలై 17 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని వివిధ గ్రామాలకు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసేందుకు కూకట్పల్లి డిపో మేనేజర్ తో చర్చించి, సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు పట్టణంలోని జాతీయ రహదారి బైపాస్ 163పై ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య స్వయంగా బస్సు నడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు మండలంలోని పలు గ్రామాల ప్రజల కోరిక మేరకు కూకట్ పల్లి డిపోకు చెందిన ఆర్ టి సి బస్ ను జగద్గిరిగుట్ట నుండి ఆలేరు, బహుద్దూర్ పేట, మంతపురి, దిలావర్ పూర్, ఇక్కుర్తి, శర్బనాపురం, మటూర్, అమ్మనబోల్, గోలనుకొండ మీదుగా జీడికల్ వరకు ఏర్పాటు చేశామని చెప్పారు. బస్సు నడిపి ఆ రూట్ లో సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ హరికి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో సి ఐ శ్రీలత, ఏడిసి సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు....

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను సన్మానించిన మాదిగ హక్కుల దండోరా నాయకులు



**బెల్లంపల్లి జూలై 17 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని మాదిగ హక్కుల దండోరా నాయకుల ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని సన్మానించేందుకు బెల్లంపల్లి నియోజకవర్గం నుండి మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ,కాంపెల్లి రాజం మాదిగ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో హైదరాబాద్ కి తరలి వెళ్లి అడ్లూరి లక్ష్మణ్ ను సన్మానిచడం జరిగింది. ఈ సందర్బంగా లక్ష్మణ్ మాట్లాడుతూ...మాదిగలను మాదిగ ఉపకులాలను నా సొంత కుటుంబంగా భావించి ప్రతి ఒక్కరికి మేలు జరిగేలా చట్టపరంగా పాలన కొనసాగిస్తానని,నాకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని,ప్రతి పేదవాడి ఆకలి తీర్చే మెతుకునవుతానని తెలియజేశారు. ఈ సన్మానంతో నాకు మరింత బాధ్యత పెరిగిందని,మాదిగ హక్కుల దండోరాకు తన వంతు తోడ్పాటు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ యంగ్ డైనమిక్ లేడీ టైగర్ గద్దల హైమావతి మాదిగ,బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు కాంపెల్లి సతీష్ మాదిగ,ప్రధాన కార్యదర్శి గద్దల కుమారస్వామి మాదిగ,ఎక్స్ కౌన్సిలర్ సీనియర్ నాయకులు లింగంపల్లి రాములు మాదిగ, ఉపాధ్యక్షులు సిరికొండ మహేందర్ మాదిగ తదితరులు ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు...

# అన్యాక్రాంతమవుతున్న10 శాతం భూములను పరిశీలించిన ఎమ్మెల్యే పైడి

-భూములను కాపాడాలని మున్సిపల్ కమిషనర్ రాజుకు ఆదేశాలు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 17 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం మామిడిపల్లి, కోటర్మూర్లలో అన్యాక్రాంతమవుతున్న 10 శాతం భూములను గురువారం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి సుడిగాలి పర్యటనలో పరిశీలించి అడలెత్తించారు. 10 శాతం భూములు అన్యాక్రాంతం కాకుండా హద్దులను ఏర్పాటు చేసి కాపాడాలని మున్సిపాల్ కమిషనర్ రాజుకు, టౌన్ ప్లానింగ్ అధికారులకు 10 శాతం భూములు కాలనీవాసులకు ఉపయోగపడేలా చూడాలని అన్నారు. నిరంతరం 10 శాతం భూములపై పర్యవేక్షించాలని ఆదేశించారు. మామిడిపల్లిలో జరుగుతున్న అర్బన్ హెల్త్ సెంటర్ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ నాణ్యతతో కూడిన పనులు చేయాలని కాంట్రాక్టర్ మల్లేష్ కు సూచించారు. పట్టణ ప్రకృతి వనాలను పరిశీలించి రావి, వేప, అందమైన పూల మొక్కలు నాటాలని సూచించారు, అనంతరం గుండ్ల చెరువు వద్ద జరుగుతున్న ట్యాంక్ బాండ్ పనులను పరిశీలించి వినాయకుని నిమజ్జనానికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పకడ్బందీగా పనులు చేయాలని డి ఈ ని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట టిపిఓ ఆంజనేయులు, టి పి ఓ లు సోహన్, బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు,సర్వ సమాజ్ అధ్యక్షుడు కొట్టాల సుమన్, మాజీ సర్వసమాజ్ అధ్యక్షుడు ఆకుల రాజు, కలిగోట ప్రశాంత్, ఖాందేశ్ ప్రశాంత్, పెద్దోళ్ల భరత్, మున్సిపల్ సిబ్బంది రామ్ సింగ్, అర్జున్, అన్వేష్, తదితరులు ఉన్నారు.

# కాటమయ్య రక్షణ కవచం (సేఫ్టీ కిట్ల ) పంపిణీ



**సూర్యాపేట, జూలై 17 (అఖండ భూమి న్యూస్):** గౌడన్నల పాలిట కాటమయ్య రక్షణ కవచం (సేఫ్టీ కిట్లు ) సంజీవని అని కల్లుగీత కార్మిక సంఘం (కేజీకేఎస్) సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు జేరిపోతుల కృష్ణయ్య గౌడ్ అన్నారు. గురువారం చివ్వేంల మండల పరిధిలో నిర్వహించిన సేఫ్టీ కిట్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌడన్నలకు సేఫ్టీ కిట్లు అందజేశారు. అనంతరం కృష్ణయ్య గౌడ్ మాట్లాడుతూ గౌడన్నల సంక్షేమం కొరకు కృషి చేస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కేజీకేఎస్ మండల అధ్యక్షుడు దోనేటి పిచ్చయ్య, వార్డు కౌన్సిలర్ వేములకొండ సైదులు, అక్కలదేవిగూడెం సొసైటీ అధ్యక్షుడు పుట్ట చంద్రయ్య, వట్టి ఖమ్మం పహాడ్ సొసైటీ అధ్యక్షుడు పబ్బు జానయ్య, తదితర సొసైటీ, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన చేపట్టి జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన వట్టె జానయ్య యాదవ్ అనుచరులు



**సూర్యాపేట, జూలై 17 (అఖండ భూమి న్యూస్):** డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ వట్టే జానా యాదవ్ మరియు ఆయన అనుచరుల ఫోన్లను 2023 శాసనసభ ఎన్నికల ముందు టాపింగ్ చేయించిన మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పై రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని ఆయన శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద వట్టే జానా యాదవ్ అనుచరులు గురువారం నాడు నిరసన కార్యక్రమం చేపట్టి గుంతకంట్ల జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ 2023 ఎన్నికల సమయంలో బి ఎస్ పి పార్టీ తరపున యాదవ్ పోటీ చేసిన సమయంలో జగదీశ్ రెడ్డి తాను ఓడిపోతాననే భయంతో, వట్టె జానయ్య యాదవ్ పైఅక్రమంగా కేసులు పెట్టడమే కాకుండా ఆయన ఫోన్లను ఆయన అనుచరుల ఫోన్లు టాపింగ్ చేయించారని వట్టే జాయిన్ యాదవ్ కు ఓట్లు పడకుండా కుట్రలు చేశారని వారు ఆరోపించారు. జగదీష్ రెడ్డికి వ్యతిరేకంగా బీసీ ఎస్సీ ఎస్టి మైనార్టీలు ఏకమై ఉద్యమంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోరాటం చేస్తామని, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేంత వరకు కూడా ఎస్సీ ఎస్టీ బీసీలు ఐక్యంగా పోరాటం చేస్తారని వారు తెలియజేశారు.

